

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త


తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 బుధవారం 04 నవంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది:



- దక్షిణ కోస్తాంధ్రపై మురసు తీవ్ర తుపాను ప్రభావం
- రానున్న 3 గంటల్లో పలు జిల్లా లకు కుండపోత వర్ష సూచన
- ఆకస్మిక వరదలపై లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక
- పొంగిపొర్లే వాగులు దాట వద్దని అధికారుల విజ్ఞప్తి
- క్రమంగా బలహీనపడనున్న తుపాను, రాత్రికి తగ్గునున్న గాలులు

2




పుట్టినరోజు నాడే వంగవీటి రాధా శుభవార్త వింటారు:

- వంగవీటి రాధాకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- రాధా గెలుపుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం
- విజయవాడ మేయర్ ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి రాధా ఆధిక్యం
- అనూహ్యంగా రెండో స్థానంలో ఏబీ వెంకటేశ్వరరావు, మూడో స్థానంలో వైసీపీ
- రాధా నాయకత్వంలో విజయవాడ అభివృద్ధి చెందుతుందని పవన్ ఆకాంక్ష

2

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి..

- ఇది సుపరిపాలనకు దక్కిన విజయం:
- స్థానిక ఎన్నికల ఫలితాలపై స్పందించిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలనను చూసే ప్రజలు కూటమికి ఓటేశారని వెల్లడి
- రాజకీయాల కన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత అని ఉద్ఘాటన
- అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేశామని వివరణ
- ప్రజలు మెచ్చే పాలన అందిం చడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు స్పందించారు. వెలువడుతున్న ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా పయనిస్తోందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయి ఫలితాలు వెలువడి, మరింత స్పష్టత రానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలు తమ ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు. "మేం చేస్తున్న సుపరిపాలనను - మిగతా2లో...


నగరి, పుత్తూరులో పలు వార్డులు గెలుచుకున్న వైసీపీ.

- రోజాను కలిసిన వైసీపీ విజేతలు
- విజేతలను అభినందించిన రోజా
- మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని వ్యాఖ్య

2



ఏపీ పురపోరు.. క్లీన్ స్వీప్ దిశగా కూటమి.. లేటెస్ట్ ట్రెండ్స్ ఇవిగో!



- పురపోరులో కూటమి పార్టీల జోరు
- 13 కార్పొరేషన్లలో 12 చోట్ల కూటమి ఆధిక్యం
- 87 మున్సిపాలిటీల్లో 60 కైవసం

ఆంధ్రప్రదేశ్ పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. మంగళవారం జరుగుతున్న ఓట్ల లెక్కింపులో దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కూటమి అభ్యర్థులు విజయపథంలో దూసుకెళుతున్నారు. ఈ ఫలితాలు వైసీపీకి కోలుకోలేని దెబ్బగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా ఫలితాలు దాదాపు ఏకపక్షంగా వెలువడుతున్నాయి. ఈ సాయంత్రానికి కూటమి 13 కార్పొరేషన్లలో 12 చోట్ల ఆధిక్యంలో ఉండగా.. 87 మున్సిపాలిటీల్లో 60 స్థానాల్లో విజయబావుటా ఎగురవేసింది. ప్రధాన నగరపాలక సంస్థలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కడప, మచిలీపట్నంలలో కూటమి మేయర్ - మిగతా2లో...

జగన్ సొంత గడ్డపై టీడీపీ చారిత్రక విజయం..



- పులివెందులలో ఎగిరిన పసుపు జెండా
- 43 ఏళ్లలో తొలిసారి పులివెందుల మున్సిపాలిటీని కైవసం చేసుకున్న టీడీపీ
- చైర్‌పర్సన్ ఎన్నికల్లో 13,875 ఓట్ల భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గీతా కుమారి గెలుపు
- పులివెందులతో పాటు కడప జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ కూటమి విజయదుందుభి
- వైసీపీ కేవలం 3 వార్డులకే పరిమితం, కూటమికి 37 వార్డుల్లో సంపూర్ణ ఆధిపత్యం

2



కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్.. వైసీపీకి సున్నా

- మొత్తం 32 వార్డులను కైవసం చేసుకున్న టీడీపీ అభ్యర్థులు
- వైసీపీకి ఘోర పరాభవం
- ఫలితాలతో సంబరాల్లో మునిగిన టీడీపీ కార్యకర్తలు

2

స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభంజనం..

- జగన్ విధ్వంసానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు: పెమ్మసాని
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఘన విజయం
- కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారన్న పెమ్మసాని
- వైసీపీ హయాంలోని అరాచకాలకు, నేటి ప్రజాస్వామ్య ఎన్నికలకు తేడా ఇదేనని వ్యాఖ్య
- ఈవీఎంలపై వైసీపీది తప్పుడు ప్రచారం అని, బ్యాలెట్‌తోనూ ప్రజలు తిరస్కరించారని వెల్లడి
- రెండున్నరేళ్లలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళుతోందని స్పష్టీకరణ

2

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి..

-మొదటిపేజీ తరువాయి

మెచ్చి, మా పనితీరును గమనించే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. 'గుడ్ పాలిటిక్స్, గుడ్ గవర్నెన్స్' అనేదే నా ప్రాధాన్యత. రాజకీయమా, ప్రజల సమస్యల పరిష్కారమా అంటే.. నేను ఎప్పుడూ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అర్నబ్ తుపాను సమయంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లోనే నిమగ్నమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. "అనునిత్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికే పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే వెలిగొండ ద్వారా నీటిని అందించాం. అమరావతి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని తెలిపారు. అయితే, అన్ని సమస్యలు పరిష్కరించామని చెప్పడం లేదని, వారసత్వంగా వచ్చిన కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన అంగీకరించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని హామీ ఇచ్చారు. కొందరు విమర్శలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా ప్రజాసేవకే అంకితమయ్యామని చంద్రబాబు అన్నారు. "లబ్ధి పొందుతూ కూడా ఎగతాళి చేసేవారు ఉంటారు. కులాలు, మతాలు, మాకు ఓటు వేయని వారు అనే భేదాలు మేం చూడటం లేదు. అందరి కోసం పనిచేస్తున్నాం. ప్రజలు మెచ్చే పాలన అందించి, వారి ఇబ్బందులను దూరం చేయడమే మా లక్ష్యం" అని వివరించారు. ప్రజలు ఇదే విధంగా కూటమిని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జగన్ సొంత గడ్డపై టీడీపీ చారిత్రక విజయం..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా కడప జిల్లాలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. వైఎస్ కుటుంబానికి కంచుకోటగా, వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గంగా ఉన్న పులివెందుల మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి కైవసం చేసుకుంది. టీడీపీ 43 ఏళ్ల రాజకీయ చరిత్రలో పులివెందులలో జెండా ఎగరేయడం ఇదే ప్రథమం. ఎమున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా, పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి, వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై సుమారు 13,875 ఓట్ల భారీ మెజారిటీతో చారిత్రక విజయం సాధించారు. వైఎస్ కుటుంబానికి తిరుగులేని పట్టున్న ప్రాంతంలో ఇంతటి భారీ తేడాతో టీడీపీ గెలవడం వైసీపీ శ్రేణులకు ఊహించని షాక్ ఇచ్చింది. ఇక, వార్డుల వారీగా చూస్తే, కూటమి సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పోలింగ్ జరిగిన 20 వార్డుల్లో 17 చోట్ల కూటమి అభ్యర్థులు గెలుపొందగా, వైసీపీ కేవలం 3 వార్డులకే పరిమితమైంది. ఏకగ్రీవాలతో కలిపి మొత్తం 37 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించి పులివెందుల పీఠాన్ని కైవసం చేసుకున్నారు. ఈ గెలుపు కేవలం పులివెందులకు మాత్రమే పరిమితం కాలేదు. కడప జిల్లా వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ టీడీపీ కూటమి విజయదుందుభి మోగించింది. బద్వేలు, జమ్మలమడుగు, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, రాజంపేట, యర్రగుంట్ల మున్సిపాలిటీలను సైతం కైవసం చేసుకుని జిల్లాపై సంపూర్ణ పట్టు సాధించింది. ఈ ఫలితాలు కడప జిల్లా రాజకీయ సమీకరణాలను సమూలంగా మార్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఏపీ పురపోరు.. క్లీన్ స్వీప్ దిశగా కూటమి.. లేటెస్ట్ ట్రెండ్స్ ఇవిగో!

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులు స్పష్టమైన అధిక్యంతో కొనసాగుతున్నారు. ఇప్పటికే తిరుపతి మేయర్ అభ్యర్థిగా టీడీపీకి చెందిన మన్నెం శ్రీనివాస ప్రసాద్, చిత్తూరులో కఠారి హేమలత, గుంటూరులో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ గెలుపు ఖాయమైంది. విశాఖ మేయర్ స్థానంలో టీడీపీ అభ్యర్థి ముక్కా శ్రావణి 2 లక్షల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మున్సిపాలిటీల విషయానికొస్తే కూటమి జోరుకు అడ్డుకట్టే లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లో అతిపెద్ద సంచలనం ఏమిటంటే, వైసీపీ అధినేత సొంత నియోజకవర్గమైన పులివెందుల మున్సిపాలిటీని సైతం టీడీపీ కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ అభ్యర్థులు నర్సీపట్నం, పాలకొండ, జగ్గయ్యపేట, తాడిపత్రి, ప్రొద్దుటూరు, పుంగనూరు, పలమనేరు వంటి కీలక మున్సిపాలిటీలలో విజయం సాధించారు. మిత్రపక్షాలైన జనసేన తెనాలి, నర్సాపురం, సామర్లకోట, మడకశిరలలో, బీజేపీ గూడూరు, యర్రగుంట్ల, ఎలమంచిలిలలో గెలుపొందాయి. వెలువడిన ఫలితాల ప్రకారం, వైసీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే విజయం సాధించి నామమాత్రంగా మిగిలింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నప్పటికీ, ఫలితాల సరళి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ గెలుపు పట్టణ ప్రాంతాల్లో అధికార కూటమికి ఉన్న బలమైన ప్రజామోదాన్ని స్పష్టం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్.. వైసీపీకి సున్నా

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి విజయాల బాటలో పయనిస్తోంది. ముఖ్యంగా, చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కలేదు. కనీసం ఖాతా కూడా తెరవకపోవడంతో ఆ పార్టీకి కుప్పంలో తీవ్ర నిరాశ ఎదురైంది. కుప్పం ఫలితం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కుప్పంలో టీడీపీ సాధించిన ఈ ఘన విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఫలితాలు వెలువడిన వెంటనే పలుచోట్ల బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నగరి, పుత్తూరులో పలు వార్డులు గెలుచుకున్న వైసీపీ.

-మొదటిపేజీ తరువాయి

నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు పలు వార్డుల్లో విజయం సాధించారు. నగరి మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులను వైసీపీ కైవసం చేసుకోగా, పుత్తూరులో 4 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నగరిలో 3, 15, 18, 23, 26, 28, 38 వార్డులతో పాటు, పుత్తూరులో 4, 27, 29, 36 వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు మాజీ మంత్రి రోజాను కలిశారు. ఈ సందర్భంగా విజేతలను రోజా అభినందించారు. అనంతరం రోజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో రౌడీయిజం, గూండాయిజంతో తమ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని, అయినప్పటికీ తమ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలవడం సంతోషంగా ఉందని అన్నారు రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని రోజా మండిపడ్డారు. పోలీసులు, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం విజయాలు సాధించిందని విమర్శించారు. ఇన్ని ఇబ్బందులు పెట్టినా వైసీపీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని ఆమె స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో రౌడీ రాజకీయాలకు ప్రజలు ఓటుతోనే సమాధానం చెబుతారని, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రోజా ధీమా వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభంజనం..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చారిత్రాత్మక విజయం సాధించడంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర, అరాచక పాలనను ప్రజలు తమ ఓటుతో నిర్ద్వంద్వంగా తిరస్కరించారని, కూటమి ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గెలుపు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల సమష్టి నాయకత్వంపై ప్రజలు ఉంచిన అచంచల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చిందని పెమ్మసాని వివరించారు. పేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వికలాంగులకు అందిస్తున్న రూ.4,000, రూ.6,000 పెన్షన్లు, 'తల్లికి వందనం', 'దీవం', 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాల ద్వారా సుమారు రూ.1,50,000 కోట్ల సంక్షేమాన్ని నేరుగా ప్రజలకే అందించామని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ, 'రాయలసీమ రైజింగ్' వంటి కార్యక్రమాలతో యువతకు, వెనుకబడిన ప్రాంతాలకు భరోసా ఇస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తున్నాయని కొనియాడారు.

-అరాచక పాలనకు, ప్రజాస్వామ్య పాలనకు తేడా ఇదే

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికలకు, నేటి కూటమి పాలనలో జరిగిన ఎన్నికలకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని పెమ్మసాని ఎద్దేవా చేశారు. 2019 తర్వాత జగన్ ప్రభుత్వం ప్రత్యర్థులపై గంజాయి, హత్యాయత్నం కేసులు పెడతామని బెదిరించి, పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపేస్తామని ఒత్తిడి చేసి నామినేషన్లు వేయనీయకుండా చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ వార్డులు కలిపి 1,44,000 స్థానాలకు గాను 50,000 స్థానాలను, అంటే 35 శాతం సీట్లను బలవంతంగా ఏకగ్రీవం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు అత్యంత శాంతియుతంగా ఎన్నికలు జరిగాయని, ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారని అన్నారు. ఫలితాలు వెల్లడైన 92 మున్సిపాలిటీల్లో 88 చోట్ల, అంటే 90 శాతానికి పైగా స్థానాల్లో ప్రజలు కూటమికి పట్టం కట్టారని వెల్లడించారు.

-ఈవీఎంలపై నెపం కాదు.. ప్రజల తిరస్కరణే కారణం

ఓడిపోతే ఈవీఎంలపై నెపం వేయడం వైసీపీకి అలవాటైందని పెమ్మసాని మండిపడ్డారు. 2023లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, 2024 తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు, నేటి స్థానిక సంస్థల ఎన్నికలు అన్నీ బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయని, అన్నింటిలోనూ వైసీపీని ప్రజలు చావుదెబ్బ కొట్టారని గుర్తుచేశారు. వైసీపీ మార్చాల్సింది మిషన్లను కాదని, ప్రజల్లో వారిపై ఉన్న వ్యతిరేకతను గుర్తించాలని హితవు పలికారు. ఎంతటి భావోద్వేగాలు ఉన్నా సంయమనం పాటించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని, ఆయన నాయకత్వ పటిమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో నిలిచిపోయిన 92 కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పట్టాలెక్కించామని పెమ్మసాని తెలిపారు. కేంద్ర సహకారంతో 3 లక్షల గ్రామీణ ఇళ్లు, 'జల్ జీవన్ మిషన్' ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి, గుంతలు పడ్డ రోడ్ల మరమ్మతులు, పోలవరం సహా 36 ప్రాజెక్టులకు రూ.35,000 కోట్లతో పనులు వేగవంతం చేశామన్నారు. జగన్ ప్రభుత్వం 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచితే, తాము 'ట్రూ-డౌన్' విధానంలో ప్రజలపై భారం పడకుండా చూస్తున్నామన్నారు. రాబోయే రెండున్నరేళ్లలో మరింత కసితో పనిచేసి ఏపీని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుపుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు.



భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది:

-మొదటిపేజీ తరువాయి

దక్షిణ కోస్తాంధ్రపై ప్రభావం చూపుతున్న 'మురసు' తీవ్ర తుపాను కారణంగా రానున్న మూడు గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి, ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 'మురసు' తీవ్ర తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఇది బాపట్లకు 40 కి.మీ, ఒంగోలుకు 50 కి.మీ, విజయవాడకు 90 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరుతో పాటు నెల్లూరు, కడప, నంద్యాల జిల్లాల్లోనూ అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ కీలక సూచనలు జారీ చేశారు. "భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు. ఆకస్మిక వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, 'మురసు' తుపాను క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ రోజు రాత్రి నుంచి ఈదురుగాలుల తీవ్రత కూడా తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. అయినప్పటికీ, అధికార యంత్రాంగం నుంచి హెచ్చరికలు తొలగించే వరకు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

పుట్టినరోజు నాడే వంగవీటి రాధా శుభవార్త వింటారు:

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న విజయవాడ మేయర్ ఎన్నికల ఫలితాలపై డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ తన పుట్టినరోజు నాడే విజయవార్త వింటారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నేడు రాధాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ ఒక ప్రకటన విడుదల చేశారు. "జనసేన నాయకుడు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ జన్మదినం నాడే ఆయన శుభవార్త వింటారు. ఆయన నాయకత్వంలో విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసం ఉంది. వంగవీటి రాధాకృష్ణ గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను," అని పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో అందరి దృష్టి విజయవాడ మేయర్ పీఠంపైనే నిలిచింది. ఇక్కడ జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి తరపున వంగవీటి రాధా బరిలో నిలవగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రంగంలోకి దిగడంతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. ప్రస్తుతం వెలువడుతున్న కౌంటింగ్ సరళి ప్రకారం, అధికార కూటమి అభ్యర్థి వంగవీటి రాధా స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అనూహ్యంగా, ఏబీ వెంకటేశ్వరరావు రెండో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. వైసీపీ అభ్యర్థి, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మూడో స్థానానికి పరిమితమయ్యారు. దీంతో కూటమి శ్రేణులు సంబరాలకు సిద్ధమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ముందుగా చెప్పినట్టే రాధాకు పుట్టినరోజు కానుకగా విజయం దక్కనుందని వారు అభిప్రాయపడుతున్నారు.

రాప్తాడు దాడి నిందితుడి కుడి కాలు తొలగింపు.. కొనసాగుతున్న చికిత్స

-పోలీసుల కాల్పుల్లో గాయపడటంతో అనివార్యమైన శస్త్రచికిత్స
-సోమవారం అర్ధరాత్రి అనంతపురం జీజీహెచ్‌లో ఆపరేషన్ పూర్తి
-అరెస్టును ప్రతిఘటించి దాడికి యత్నించడంతో పోలీసుల కాల్పులు
-ప్రస్తుతం ఐసీయూలో చికిత్స.. నిలకడగా ఆరోగ్యం

అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థినిపై చైన్‌సాతో దాడికి పాల్పడిన నిందితుడు హేమంత్ తన కుడి కాలును కోల్పోయాడు. అరెస్టు సమయంలో పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడటంతో, వైద్యులు అతడి కాలును తొలగించాల్సి వచ్చింది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (జీజీహెచ్) ఈ శస్త్రచికిత్స నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి తెలిపారు. ఆదివారం ఆత్మకూరు అటవీ ప్రాంతంలో హేమంత్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆ సమయంలో అతడు లొంగిపోకుండా ప్రతిఘటించడమే కాక, ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై దాడికి ప్రయత్నించాడు. పోలీసులు హెచ్చరికగా కాల్పులు జరిపినా వెనక్కి తగ్గకపోవడంతో, ఆత్మరక్షణ కోసం నిందితుడి కాళ్లపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో హేమంత్ కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, కుడి కాలిలో రక్త ప్రసరణ పూర్తిగా నిలిచిపోయి కణజాలం దెబ్బతినడంతో, మోకాలి పైభాగం నుంచి కాలును తొలగించడం తప్పనిసరి అయింది. దెబ్బతిన్న రక్తనాళాల కారణంగా ఎడమ కాలికి కూడా వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం హేమంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఐసీయూలో చికిత్స పొందుతున్నాడని వైద్యులు వెల్లడించారు. అక్టోబర్ 31న రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలోకి చొరబడిన హేమంత్, చైన్‌సాతో ఇద్దరు విద్యార్థినులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గోపిక అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడగా, బెంగళూరులో చికిత్స అనంతరం కోలుకుంటోంది. ఆమెను కాపాడే ప్రయత్నంలో మరో విద్యార్థిని కూడా గాయపడింది. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



ఉద్యోగాల పేరుతో మోసం.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న విశాఖ యువకులు!

-ఉద్యోగాల పేరుతో మోసం చేసి సైన్యంలోకి బలవంతంగా పంపిన వైనం
-తమను కాపాడాలంటూ వీడియోల ద్వారా వేడుకుంటున్న బాధితులు
-స్పందించిన మంత్రి నారా లోకేశ్.. అధికారులకు కీలక ఆదేశాలు
-ఐదుగురిలో ముగ్గురి ఆచూకీ రెండు నెలలుగా గల్లంతు

మెరుగైన ఉపాధి కోసం రష్యాకు వెళ్లిన విశాఖపట్నం, వరిసర ప్రాంతాలకు చెందిన ఐదుగురు యువకులు అక్కడ మోసపోయి, ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో చిక్కుకుపోయారు. ఉద్యోగాల పేరిట ఏజెంట్లు తమను మోసం చేసి రష్యా సైన్యంలో బలవంతంగా చేర్పించారని, ప్రాణాలతో తిరిగి వస్తామో లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తూ ఇద్దరు యువకులు వీడియో సందేశాలు పంపారు. గాజువాక మండలం, దువ్వాడ సమీపంలోని జేఎన్ఎన్యుఆర్ఎం కాలనీకి చెందిన జెట్టి వంశీ సహా ఐదుగురు యువకులు గత ఏడాది జులైలో రష్యాకు వెళ్లారు. రష్యా సైన్యానికి ఫుడ్ ప్యాకింగ్ అందజేయడం వంటి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించిన ఏజెంట్లకు ఒక్కొక్కరు సుమారు రూ. 3.6 లక్షల వరకు చెల్లించారు. అయితే, అక్కడికి వెళ్లాక వారిని మోసగించి బలవంతంగా సైన్యంలో చేర్పించారు. వీరిలో ముగ్గురిని సుమారు రెండు నెలల క్రితం తీవ్రమైన యుద్ధ ప్రాంతానికి తరలించగా, అప్పటి నుంచి వారి ఆచూకీ తెలియడం లేదు. ప్రస్తుతం వంశీ, అతడి స్నేహితుడు సతీశ్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. సైనిక దుస్తుల్లో ఉన్న వారు పంపిన వీడియోలో, తమ ఇష్టానికి విరుద్ధంగా యుద్ధంలోకి పంపుతున్నారని, ప్రాణభయంతో ఉన్నామని, వెంటనే తమను కాపాడాలని కన్నీటితో వేడుకున్నారు. దీంతో వంశీ తల్లి అప్పలకొండ, ఇతర కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. యువకులను సురక్షితంగా, వేగంగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన సోషల్ మీడియా ద్వారా తెలిపారు. మరోవైపు, మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని రష్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చలు జరుపుతోంది.



సరళ దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

-సంక్షేమం, అభివృద్ధికి ప్రజల మద్దతు.-పార్నపల్లెలో కూటమి ప్రచారం
-సింహాద్రిపురం జడ్పీటీసీ మారెడ్డి భరత్ రెడ్డిలి
లింగాల కదిలించే వార్త నవంబర్ 3

లింగాల మండలంలోని పార్నపల్లె గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి భరత్ రెడ్డి జొన్నలగడ్డ ధనుంజయ నాయుడు(పార్నపల్లె ధన) ,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి , లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి , లింగాల మండల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి . కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే





లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలను కలిసి కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి కి మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

పులివెందుల ప్రాంతాభివృద్ధే మా ధ్యేయం

-జడ్పీ టీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం
-బీటెక్ రవి,మారెడ్డి లత రెడ్డిలి
పులివెందుల రూరల్ కదిలించే వార్త నవంబర్ 3

పులివెందుల మండల జడ్పీ టీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కి మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ఎర్రబల్లె చెరువుకు నీటి అవసరం అత్యంత కీలకమని, కువ్వం ప్రాంతానికి వెళ్లే నీటిని గేట్లు ఎత్తి డైవర్ట్ చేసి ఎర్రబల్లె చెరువు నింపే బాధ్యతను తాము తీసుకున్నామని తెలిపారు. ?ఎలక్షన్లు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రాంత అభివృద్ధి, చెరువులు నిండడం మరియు ప్రజల సంక్షేమం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతగా విన్నవించుకున్నా పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో కూటమి నాయకుల సహకారంతో చెరువుల నింపేందుకు మరియు ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. స్థానిక రైతులు, ప్రజలు పార్టీలకంటే ప్రాంత అభివృద్ధి కోసం తమకు సహకరించాలని



కోరుతూ, రాబోయే రోజుల్లోనూ ఈ ప్రాంతం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షుడు మర్తల జగన్మోహన్ రెడ్డి, ఈ కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యోగ నంద రెడ్డి, బాబు రెడ్డి, కూటమి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

పత్రికా ప్రకటన

కూటమి ఘన విజయం చారిత్రాత్మకం

-చిత్తూరు ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- చిత్తూరు నగరం మేయర్గా మెజారిటీతో గెలుపొందిన కటారి హేమలత గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
చిత్తూరు రూరల్ కదిలించే వార్త 03 నవంబర్

చిత్తూరు నగరపాలక సంస్థ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి శ్రీమతి కటారి హేమలత గారికి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రాత్మక గెలుపు చిత్తూరు నగర ప్రగతికి సరికొత్త బాటలు వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటన విడుదల చేస్తూ, శ్రీమతి కటారి హేమలత గారి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన తెలుగుదేశం ఎఎూ జనసేన, భారతీయ జనతా పార్టీ (BJP) కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.అందరి సమష్టి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కూటమి ప్రభుత్వానికి జై కొడుతూ.. గౌరవ దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు సమర్థవంతమైన నాయకత్వాన్ని బలవరుస్తూ కూటమిని ఆదరించిన చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలందరికీ, అలాగే నా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని అశేష ప్రజానీకానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, చిత్తూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



పులివెందుల 15వ వార్డులో వైఎస్సార్సీపీ విజయం

-మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ఘన విజయం
-జగన్మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డిలకు కృతజ్ఞతలు
-ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తాం
పులివెందుల కదిలించే వార్త నవంబర్ 03:

పులివెందుల మున్సిపాలిటీ వార్డు ఫలితాల్లో భాగంగా 15వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ఘన విజయం సాధించారు.తన సమీప ప్రత్యర్థి అయిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శివపై ఆయన దాదాపు 357 ఓట్ల మెజారిటీతో విజయం దక్కించుకున్నారు.?ఈ విజయం అనంతరం వల్లెపు వరప్రసాద్ మాట్లాడుతూ,తనను ఆదరించి గెలిపించిన 15వ వార్డు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు తనకు ప్రజాసేవ చేసేందుకు మళ్లీ అవకాశం కల్పించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,వైఎస్ మనోహర్ రెడ్డి,దుష్యంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?గడిచిన 15 ఏళ్లుగా పులివెందుల మున్సిపాలిటీ



పరిధిలో కౌన్సిలర్గా,వైస్ చైర్మన్గా,చైర్మన్గా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నానని ఆయన గుర్తుచేశారు.వార్డులోని ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ,అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృత చర్యలు



-పులివెందులలో ఎన్నికల అనంతరం పటిష్ట నిఘా
-పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు
పులివెందుల కదిలించే వార్త నవంబర్ 3

పులివెందుల మునిసివల్ ఎన్నికల ముగింపు నేపథ్యంలో వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు పర్యవేక్షణలో పోలీసులు పట్టణంలో మైక్ ద్వారా ముమ్మర అవగాహన ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం



పట్టణంలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 అమలులో ఉన్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలు,ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాల నిర్వహణపై పూర్తి నిషేధం విధించారు. ?బాణసంచా కాల్చడం, రెచ్చగొట్టే నినాదాలు చేయడం,ఇతర పార్టీల నాయకులు లేదా శ్రేణులను కించపరిచేలా వ్యవహరించడం నేరమని రాజకీయ పార్టీల కార్యకర్తలు,అభిమానులు పరస్పర ఘర్షణలకు తావిచ్చేలా ప్రవర్తించరాదని ?సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత పోస్టులు, అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే సందేశాలను వ్యాప్తి చేస్తే సైబర్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తారని ?గత వివాదాలను ప్రస్తావిస్తూ ఎవరైనా ఘర్షణలకు దిగితే ఉపేక్షించేది లేదన్నారు. పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలంతా సహకరించాలని ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నా వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని,అత్యవసర సమయాల్లో డయల్ 112కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.?ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటికీ పట్టణంలో పోలీసు పహారా,పటిష్ట బందోబస్తు కొనసాగుతుందని అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు స్పష్టం చేశారు. పౌరులంతా సంయమనం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు విభాగానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా పోలీసు కార్యాలయం కోరింది

కమల్ అమృత్ వాణి-305



ఉపకారస్య స్మరణం గుణవృద్ధేః సుధాకరమ్।
కృతఘ్నతా హృదౌ పాపం కృతజ్ఞతా మహద్ధనమ్॥
తాత్పర్యం. మనకు మేలు చేసినవారిని గుర్తుంచుకోవడం ఒక గొప్ప నైతిక గుణం.సహాయం చేసిన వ్యక్తి చిన్నవాడా,పెద్దవాడా అనే భేదం చూపకూడదు.అవసర సమయంలో అందించిన చిన్న తోడ్పాటు కూడా జీవితాంతం గుర్తుంచుకోవాలి. ఉపకారాన్ని మరచిపోవడం కృతఘ్నతకు దారి తీస్తుంది. కృతజ్ఞత అనేది కేవలం ధన్యవాదాలు చెప్పడమే కాదు, మన ప్రవర్తనలో ప్రతిఫలించాలి. మనకు సహకరించినవారిని తగిన సమయంలో గౌరవించడం మన సంస్కారం.వారి సహాయాన్ని ఇతరుల ముందు గుర్తించడం కూడా మంచి లక్షణం.ఉపకారాన్ని గుర్తుంచుకునే వ్యక్తి సంబంధాలను విలువైనవిగా కాపాడుకుంటాడు.కృతజ్ఞత కలిగిన హృదయం మానవ సంబంధాలకు మాధుర్యాన్ని అందిస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ప్రజా సేవే పరమావధిగా నిరంతరం పనిచేస్తా

-బీటెక్ రవికి హృదయపూర్వక కృతజ్ఞతలు
-ప్రతి వార్డు సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం
-మౌలిక వసతులు, పారిశుధ్యానికి తొలి ప్రాధాన్యం
-పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ తూగుట్ల గీతా కుమారి
పులివెందుల కదిలించే వార్త నవంబర్ 3



పులివెందుల పురప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవయే పరమావధిగా ముందుకెళ్తామని, అన్ని రకాలుగా అండదండలు అందించిన టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, పట్టణ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు మరియు పట్టణ పారిశుద్యానికి ప్రాధాన్యత నిచ్చే ప్రయత్నం చేస్తామని పులివెందుల మున్సిపల్ చైర్పర్సన్ గీతా కుమారి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను ఆదరించి,భారీ మెజారిటీతో గెలిపించిన పట్టణ ప్రజలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పులివెందుల పురపోరులో అనేక ఉత్కంఠభరితమైన నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటికీ మంగళవారం ఉదయం హైకోర్టు వెలువరించిన తీర్పు మేరకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన అనంతరం తమదైన శైలిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ విజయం పులివెందుల ప్రజల విజయమని,ప్రజలు అందించిన ఈ విజయానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తనకు రాజకీయంగా మార్గదర్శనం చేస్తూ పూర్తి అండదండలు అందించిన టీడీపీ నేత బీటెక్ రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పులివెందుల పట్టణ సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి వార్డులోని ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,వాటిని సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ?ముఖ్యంగా పట్టణంలో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణకు తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాజకీయాలకు అతీతంగా పులివెందులను రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

అభయాంజనేయ స్వామికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 3



పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్దు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళవారంఁ నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు - నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం

-నీటిని ఆదా చేద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం."



పులివెందుల, కదిలించే వార్త నవంబర్ 03,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు (BRICS Sustainable Lifestyle Week-–2026) లో భాగంగా మంగళవారం పులివెందుల మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయంలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందికి, వాహనదారులకు మరియు ప్రజలకు మిషన్ లైఫ్ (Mission LiFE -- Lifestyle for Environment) కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. నీరు జీవకోటికి అత్యంత అవసరమైన సహజ వనరని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడం, నీటి కుళాయిల లీకేజీలను నివారించడం, తాగునీటిని సక్రమంగా వినియోగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పరిసరాల పరిశుభ్రత మరియు సహజ వనరుల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల తనిఖీ అధికారి, కార్యాలయ సిబ్బంది, వాహనదారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆశించి
ఆదరించినందుకు కృతజ్ఞతలు

-ప్రజల కోరుకున్న అభివృద్ధిని, ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతర కృషి చేస్తా
-దశాబ్దాల కుటుంబ పాలనకు పులివెందుల ప్రజలు ఓటు హక్కు ద్వారా వీడ్కోలు
-పులివెందుల టీడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి
పులివెందుల కదిలించే వార్త నవంబర్ 3



పులివెందుల పట్టణ అభివృద్ధిని ఆశించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతర కృషి చేస్తామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని మున్సిపల్ పోరులో పులివెందులలో 40 వార్డులకు గాను 37 వార్డులలో అప్రతిహత విజయాలను సొంతం మరియు కూటమి చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఈ విజయానికి కారకులైనటువంటి ప్రజలకు మరియు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ దశాబ్దాల కుటుంబ పాలనకు పులివెందుల ప్రజలు ఓటు హక్కు ద్వారా వీడ్కోలు పలికారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పులివెందుల పట్టణ పరిధిలో అస్తవ్యస్త విధానాలను సరిదిద్దే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అయినప్పటికీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ మరియు ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా:-

-పులివెందుల 20వ వార్డు కౌన్సిలర్‌గా మునివర్ధన్ యాదవ్
పులివెందుల కదిలించే వార్త నవంబర్03



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో మునివర్ధన్ యాదవ్ 378 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదటి నుంచి చివరి వరకు ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది. ప్రారంభ రౌండ్ల నుంచే స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచిన మునివర్ధన్ యాదవ్, తన సమీప ప్రత్యర్థిపై స్పష్టమైన విజయ భేరి మోగించారు.

-ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా:-

విజయం అనంతరం మునివర్ధన్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బీఫామ్ ఇచ్చిన బీటెక్ రవి, కి ఈ గెలుపు ఆయనకు అంకితం అని, ఆయన సహకారం లేనిదే గెలుపు అసాధ్యమని స్పష్టం చేశారు, ఈ అవకాశాన్ని కల్పించిన పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి తన కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. అలాగే ఓటు వేసి గెలిపించిన 20వ వార్డు ప్రజలకు, రాత్రింబవళ్లు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డులోని మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

పులివెందుల మున్సిపాలిటీలో టిడిపి గెలుపు హర్షనీయం

సింహాద్రిపురం కదిలించే వార్త నవంబర్ 3



పులివెందుల మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి గీతా కుమారి గెలుపు హర్షణీయమని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి లోమడ మురళీమోహన్ యాదవ్, ఎంపీటీసీ నాగజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు గెలిపించారన్నారు. పులివెందులలో తొలిసారి టిడిపి జెండా ఎగురవేయడం ఎంతో సంతోషించదగ్గ పరిణామం ఉన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో టిడిపి జరిగే ఎన్నికలలో టిడిపి గెలవడం తధ్యమని వారు పేర్కొన్నారు.

పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ చారిత్రక విజయం

-భారీ మెజార్టీతో చైర్‌పర్సన్‌గా తూగుట్ల గీతా కుమారి గెలుపు
పులివెందుల కదిలించే వార్త నవంబర్ 03:



వైఎస్సార్ జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) చారిత్రక విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల పోరులో టీడీపీ తరఫున చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన తూగుట్ల గీతా కుమారి,తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అభ్యర్థి వై.ఎస్.ప్రమీలమ్మపై ఏకంగా 13,898 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.?కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అధికారికంగా ఫలితాలను వెల్లడించి,తూగుట్ల గీతా కుమారి గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు.

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం జక్కదన మరియు గంటవారిపల్లి పంచాయతీలు జడ్పిటిసి మరియు ఎంపీటీసీ మరియు టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ అభ్యర్థులు తో కలిసి బైక్ ర్యాలీ మరియు డోర్ టు డోర్ బజార్

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 03 నవంబర్



జక్కిదన మరియు గంటవారిపల్లి పంచాయతీ రెండిటికీ కలిపి 24 గ్రామాలు ఉన్నవి ఈ గ్రామాల్లో జడ్పిటిసి అభ్యర్థి సువ్వల జ్యోతి ఎంపీటీసీ అభ్యర్థి సిరిపిరెడ్డి కృష్ణమ్మ మండల పార్టీ ప్రెసిడెంట్ గురుకుల కిషన్ చంద్ బోర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ వులకింటి బాబు రెడ్డి ఎక్స్ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి బోర్ రెడ్డి ధనపాల్ రెడ్డి తులసి రామ్ యాదవ్ ఎక్స్ ఎంపీటీసీ భీమినేని మాధవ నాయుడు బిజెపి జిల్లా నాయకురాలు టీ గిరిజ గోవర్ధన్ మదన్ మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎల్ వెంకటేష్ నరసింహులు వై శంకర్ రెడ్డి పులికంటి యువకుమారెడ్డి మరియు కూటమి నాయకులు గ్రామస్తులు అందరూ కలిసి గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే అయినటువంటి డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు 24 గ్రామాల్లో డోర్ టు డోర్ తిరిగి కరపత్రాలు వంచి ఎంపీటీసీ అభ్యర్థి వరుస సంఖ్య ఒకటి జడ్పిటిసి అభ్యర్థి వరుస సంఖ్య ఒకటి రెండు ఓట్లను తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ముద్రించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఏకకంఠంతో కలిసికట్టుగా మన ఎంపీటీసీ జడ్పిటిసి గెలిపించాలని ప్రచారం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి రెండు పంచాయితీలు ప్రచారం ముగించారు

సాక్షి మ్యాథ్ బీ పోటీల్లో చైతన్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



-జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్స్‌కు 30 మంది విద్యార్థుల ఎంపిక..
విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం
వేంపల్లె నవంబర్(కదిలించే వార్త):

సాక్షి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి మ్యాథ్ బీ గణిత పోటీల్లో వేంపల్లి చైతన్య హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ప్రాథమిక రౌండ్‌లో ప్రతిభ కనబరిచి ఏకంగా 30 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. దీంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి.1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడం, వేగం, ఖచ్చితత్వం, ఏకాగ్రత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా సాక్షి మ్యాథ్ బీ పోటీలను నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ పోటీల్లో చైతన్య హైస్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకున్నారు.విద్యార్థుల తరగతుల ఆధారంగా నాలుగు కేటగిరీల్లో నిర్వహించిన ప్రాథమిక రౌండ్‌లో కేటగిరీ--1 నుంచి ఆరుగురు, కేటగిరీ--2 నుంచి తొమ్మిది మంది, కేటగిరీ--3 నుంచి పది మంది, కేటగిరీ--4 నుంచి ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించారు. మొత్తం 30 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్ఠను చాటిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.మ్యాథ్ బీ పోటీల ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గణితాన్ని ఆసక్తికరంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని, పోటీ తత్వంతో తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవచ్చని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్స్‌కు ఎంపికైన విద్యార్థులు పాఠశాల యూనిఫామ్, గుర్తింపు కార్డుతో హాజరుకానున్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన 30 మంది విద్యార్థులను పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు. తదుపరి దశ పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పులివెందుల మున్సిపల్ ఎన్నికలు



-3 వార్డుల్లో విజయం సాధించిన వైసీపీ అభ్యర్థులు
పులివెందుల కదిలించే వార్త నవంబర్03

స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోటీ జరిగిన 20 వార్డులలో ముగ్గురు అభ్యర్థులు స్పష్టమైన మెజారిటీతో విజయం



సాధించారు.?21వ వార్డు వైఎస్ మనోహర్ రెడ్డి 346 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.?15వ వార్డు వరప్రసాద్ 357 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.?6వ వార్డు పార్నపల్లి



ఝాన్సీ మేరీ, 456 ఓట్ల భారీ మెజారిటీతో విజయం దక్కించుకున్నారు. పోటీ చేసిన 20 వార్డులలో ఈ మూడు వార్డులలో గెలుపొందారు

జగన్ ఆధిపత్యానికి కూటమి అడ్డుకట్ట

-భారీ మెజార్టీతో టిడిపి చైర్మన్ అభ్యర్థి విజయం
-అదే జోరు కొనసాగించిన కౌన్సిలర్ అభ్యర్థులు
పులివెందుల కదిలించే వార్త నవంబర్ 3

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధిపత్యానికి ఆనవాళ్లుగా నిలిచిన పులివెందుల మున్సిపాలిటీలో టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో జగన్ హవాకు అడ్డుకట్ట వడగా, పులివెందుల పురపాలక చైర్పర్సన్ గా పోటీ చేసిన గీతా కుమారి సమీప ప్రత్యర్థి ప్రమీలమ్మ పై 138 75 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించగా నిలిచిన మిగిలిన కౌన్సిలర్లు కూడా అధిక మొత్తంలో విజయ బావుటా ఎగురవేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వలు కార్పొరేషన్లకు మరియు మున్సిపాలిటీలకు నిర్వహించినటువంటి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి కూటమి ప్రభుత్వం అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకోగా అదే తరహాలో పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ తన ఖాతాలో వేసుకుంది. ఎన్నికల అధికారులు తెలిపినటువంటి వివరాల మేరకు పులివెందుల మున్సిపాలిటీలో పర్సన్ గా పోటీ చేసినటువంటి తూగుట్ల గీతా కుమారి మొదటి రౌండ్లో స్వల్ప తేడాతో ముందంజలో కొనసాగగా రెండవ మరియు మూడవ రెండు నందు భారీ ఆధిక్యంలో కొనసాగారు మొత్తం మీద 25434 ఓట్లు గీత కుమారికి పోలవగా వైఎస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రమీలమ్మకు 11559 ఓట్లు పోలవ్వగా 13875 ఓట్ల మెజారిటీతో గీతా కుమారి విజయం సాధించారు అదే తరహాలోనే బీదవార్డులకు సంబంధించి 28వ వార్డు టిడిపి అభ్యర్థి వెంకట సాయి కిషోర్ 213 ఓట్ల మెజారిటీ, 33 వ వార్డు తూగుట్ల మధుసూదన్ రెడ్డి 593 ఓట్ల



మెజారిటీ, 27వ వార్డు చలమ హైమావతి 524 ఓట్ల మెజారిటీ, 23వ వార్డు కమలమ్మ 593 మెజారిటీ, 31 వ వార్డు సాతుపాటి శ్రీనివాసులు 620 ఓట్ల మెజారిటీ, 39 వ వార్డు అనిత 731 ఓట్ల మెజారిటీ, 20వ వార్డులో మునివర్ధన్ 378 ఓట్ల మెజారిటీ, 26వ వార్డు లక్ష్మీదేవి 275 ఓట్ల మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, వైకాపాకు సంబంధించి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు మాజీ కౌన్సిలర్, పార్నపల్లి ఝాన్సీ, తదితరులు వైకాపా తరఫున విజయం సాధించారు. సుదీర్ఘకాలంగా వైఎస్ కుటుంబానికి రాజకీయ అండదండలు అందించిన పులివెందులలో వైఎస్ ప్రమీలమ్మ పోటీలో ఉన్నప్పటికీ ఫలితాలు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా రావడం పట్ల రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తుండగా మరోవైపు పులివెందులలో విజయం పట్ల టిడివి కార్యకర్తలు సంబరాలతో ర్యాలీలు నిర్వహించారు.

మాక్ అసెంబ్లీ పోటీల్లో వేంపల్లి విద్యార్థుల ప్రతిభ

-మండల స్థాయిలో మొదటి, రెండవ స్థానాలు కైవసం.. నియోజకవర్గ స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక
వేంపల్లె నవంబర్ 3 (కదిలించే వార్త):



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మాక్ అసెంబ్లీ--2026 మండల స్థాయి పోటీల్లో వేంపల్లి మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం వేంపల్లి మండల విద్యాశాఖాధికారి కార్యాలయం (ఎంఈఓ) వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో వేంపల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వదో తరగతి విద్యార్థిని పి. రెడ్డసాయి మొదటి స్థానం సాధించగా, అదే పాఠశాలకు చెందిన ఎం. దేవిక రెండవ స్థానం కైవసం చేసుకుంది. పాములూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎం. నాగ వర్షిత మూడవ స్థానంలో నిలిచింది.మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన ఈ ముగ్గురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయి మాక్ అసెంబ్లీ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన, ప్రజాస్వామ్య విలువలు, చట్టసభల పనితీరుపై ఆసక్తిని పెంపొందించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

బిజెపి రాష్ట్ర మీడియా ఫ్యాన లిస్టు గాలి పుష్పావతి

బిజెపి సీనియర్ గోపీనాథ్ శుభాకాంక్షలు తెలిపారు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 3 నవంబర్

భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గాలి పుష్పలత జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు గాలి పుష్పలత కలియుగ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో మరెన్నో జన్మదినాలు సంపూర్ణ ఆరోగ్యంగా జరుపుకోవాలని కోరారు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి పురోహితుడు సురేష్ స్వామి లోక ప్రభాకర్ నాయుడు, తులసి రామ్ నాయుడు, హనుమంతరావు తదితరులు

తిరుపతి కార్పొరేషన్ 45 వ

వార్డు విజయలక్ష్మి భారీ మెజారిటీ





తిరుపతి కదిలించే వార్త 3 నవంబర్

తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలలో 45 వార్డు టిడిపి మస్యం విజయలక్ష్మి.. 1302 ఓట్లతో భారీ మెజార్టీతో గెలిచినది రాష్ట్ర షాప్ చైర్మన్ రవి నాయుడు అభినందించారు. భర్త మస్యం శ్రీనివాసులు. గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్. టిడిపి సీనియర్ నాయకుడు దంపూర్ భాస్కర్ యాదవ్. దొడ్డ రెడ్డి శంకర్ రెడ్డి తిరుపతి వార్డు లో వార్డు సెక్రటరీ యువరాజ్. సురేష్ రాము వరలక్ష్మి. లక్ష్మి. భూషణ్ .సూర్య కుమార్. మోహన్. చిట్టిబాబు. టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలతో సెలవులతో సత్కరించారు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ

శ్రీనివాస్ భారీ మెజారిటీ



తిరుపతి కదిలించే వార్త 3 నవంబర్

తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ గా విజయం సాధించిన జే.బి.శ్రీనివాస్ కు డిక్లరేషన్ అందజేస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ రిటర్నింగ్ ఆఫీసర్ భరత్. గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ టిడిపి సినీ నిర్మాత ఎన్ వి ప్రసాద్ .చిన్నంగా రమణ. సీనియర్ నాయకుడు రఘు కార్యకర్తలు పాల్గొన్నారు

హెచ్‌పీసీఎల్‌లో భారీ అగ్నిప్రమాదం..

ఉలిక్కిపడిన విశాఖ నగరం

-ఎగసిపడిన మంటలు, దట్టంగా అలముకున్న పొగ
-భయాందోళనలతో పరుగులు తీసిన స్థానికులు
-రిఫైనరీలో పేలుడు సంభవించిందన్న అనుమానాలు
-పరిస్థితిని సమీక్షిస్తున్న సేఫ్టీ వింగ్ సిబ్బంది



కదిలించే వార్త 3 నవంబర్

విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) రిఫైనరీలో సోమవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రిఫైనరీ ప్రాంగణం నుండి ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. ఈ ఘటనతో నగరంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఎగసిపడుతున్న అగ్నికీలలను, దట్టమైన పొగను చూసి సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణభయంతో ఇళ్ల నుండి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. సమాచారం అందిన వెంటనే హెచ్‌పీసీఎల్ అంతర్గత భద్రతా విభాగం (సేఫ్టీ వింగ్) సిబ్బంది యుద్ధప్రాతిపదికన ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టారు. రిఫైనరీలో ఏదైనా పేలుడు సంభవించిన కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, జరిగిన ఆస్తి నష్టంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరిగినట్లు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. అధికారులు ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించారు.

ఉప్పలపాడు, సుబ్బాయంపేటలో కూటమి అభ్యర్థుల విస్తృత ప్రచారం





గండేపల్లి నవంబర్ 3 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో కూటమి నాయకులు బలవరిచిన ఎంపీటీసీ అభ్యర్థి మెడిబోయిన శివరామకృష్ణ, మండల జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గన్ని లక్ష్మిశ్రీను మంగళవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప్పలపాడు, సుబ్బయంపేట గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని,గ్రామ అభివృద్ధికి ప్రజలు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థులు కోరారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అడబాల భాస్కరరావు, అడబాల రామాంజనేయులు, మెడిబోయిన శ్రీను, గంధం కాపు,తులాటీ వెంకన్న,గొల్లవిల్లి అప్పలరాజు, బొండా శ్రీను,తమటం వీరబద్రరావు, గొల్లవిల్లి శ్రీను, తదితరులు ప్రచారంలో పాల్గొని ప్రజలను కలిశారు.వర్షం కురుస్తున్నప్పటికీ ప్రచార కార్యక్రమం కొనసాగడంతో కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉప్పలపాడు, సుబ్బాయంపేట గ్రామాల్లో కూటమి అభ్యర్థుల తరపున ఓటర్లను కలిసి గాజు గ్లాసుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను మద్దతు కోరుతున్నారు.

యువతకు అవకాశం గ్రామాభివృద్ధే లక్ష్యం

-మల్లేపల్లి ఎంపీటీసీ బరిలో నాగ సాయి వరలక్ష్మి విస్తృత ప్రచారం

గండేపల్లి నవంబర్ 3 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఎంపీటీసీ-1 అభ్యర్థి గంటా నాగ సాయి వరలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఆశీస్సులతో, కూటమి నాయకులు బలపరిచిన అభ్యర్థిగా ఆమె గ్రామంలోని ఓటర్లను నేరుగా కలుస్తూ ప్రచారం నిర్వహించారు. వర్షం కురుస్తున్నప్పటికీ ప్రచారాన్ని కొనసాగిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ, ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా నాగ సాయి వరలక్ష్మి మాట్లాడుతూ రాజకీయాల్లో తనలాంటి యువతకు అవకాశం కల్పించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్‌తో పాటు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి పూర్తి స్థాయిలో



కృషి చేస్తానన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో తనకు మద్దతుగా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మల్లేపల్లి గ్రామ ఓటర్లను నాగ సాయి వరలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు రామకుర్తి నరసింహం, కాటేపల్లి భద్రం, దిడ్డి చిన్న శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న విశాఖ యువకులు!

-ఉద్యోగాల పేరుతో మోసం చేసి సైన్యంలోకి బలవంతంగా పంపిన వైనం
-తమను కాపాడాలంటూ వీడియోల ద్వారా వేడుకుంటున్న బాధితులు
-స్పందించిన మంత్రి నారా లోకేశ్.. అధికారులకు కీలక ఆదేశాలు
-ఐదుగురిలో ముగ్గురి ఆచూకీ రెండు నెలలుగా గల్లంతు

గండేపల్లి నవంబర్ 3 (కదిలించే వార్త):

మెరుగైన ఉపాధి కోసం రష్యాకు వెళ్లిన విశాఖపట్నం, పరిసర ప్రాంతాలకు చెందిన ఐదుగురు యువకులు అక్కడ మోసపోయి, ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో చిక్కుకుపోయారు. ఉద్యోగాల పేరిట ఏజెంట్లు తమను మోసం చేసి రష్యా సైన్యంలో బలవంతంగా చేర్పించారని, ప్రాణాలతో తిరిగి వస్తామో లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తూ ఇద్దరు యువకులు వీడియో సందేశాలు పంపారు. గాజువాక మండలం, దువ్వాడ సమీపంలోని జేఎన్ఎన్యుఆర్ఎం కాలనీకి చెందిన జెట్టి వంశీ సహా ఐదుగురు యువకులు గత ఏడాది జులైలో రష్యాకు వెళ్లారు. రష్యా సైన్యానికి ఫుడ్ ప్యాకింగ్ అందజేయడం వంటి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించిన ఏజెంట్లకు ఒక్కొక్కరు సుమారు రూ. 3.6 లక్షల వరకు చెల్లించారు. అయితే, అక్కడికి వెళ్లాక వారిని మోసగించి బలవంతంగా సైన్యంలో చేర్పించారు. వీరిలో ముగ్గురిని సుమారు రెండు నెలల క్రితం తీవ్రమైన యుద్ధ ప్రాంతానికి తరలించగా, అప్పటి నుంచి వారి ఆచూకీ తెలియడం లేదు. ప్రస్తుతం వంశీ, అతడి స్నేహితుడు సతీశ్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. సైనిక దుస్తుల్లో ఉన్న వారు పంపిన వీడియోలో, తమ ఇష్టానికి



విరుద్ధంగా యుద్ధంలోకి పంపుతున్నారని, ప్రాణభయంతో ఉన్నామని, వెంటనే తమను కాపాడాలని కన్నీటితో వేడుకున్నారు. దీంతో వంశీ తల్లి అప్పలకొండ, ఇతర కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. యువకులను సురక్షితంగా, వేగంగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన సోషల్ మీడియా ద్వారా తెలిపారు. మరోవైపు, మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని రష్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చలు జరుపుతోంది.

ఏపీ పురపోరు: 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం.. సాయంత్రానికి ఫలితాలు

-రాష్ట్రవ్యాప్తంగా 138 కేంద్రాల్లో మొదలుకానున్న కౌంటింగ్
-రాత్రి 8 గంటల కల్లా ఫలితాలు వెలువడే అవకాశం
-టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి, వైఎస్సార్‌సీపీ మధ్య ప్రధాన పోటీ
-సీసీటీవీల నిఘాలో పటిష్ఠ భద్రత నడుమ లెక్కింపు ప్రక్రియ

కదిలించే వార్త 3 నవంబర్


ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఈ (మంగళవారం) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు రాత్రి 8 గంటల కల్లా వెలువడే అవకాశం ఉంది. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) 138 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోని మొత్తం 3,186 వార్డులకు నవంబర్ 1న పోలింగ్ జరిగింది. ఇందులో కార్పొరేషన్లలో 804, మున్సిపాలిటీలు/నగర పంచాయతీలలో 2,382 వార్డులు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో 96,89,061 మంది ఓటర్లకు గాను 60,22,411 మంది (62.16 శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. మొత్తం 556 కౌంటింగ్ హాళ్లు, 6,831 టేబుళ్లను ఏర్పాటు చేసి, 47,817 మంది సిబ్బందిని నియమించింది. అత్యధికంగా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కు 10 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద



1,372 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఆ తర్వాత బ్యాలెట్ పత్రాలను 25 చొప్పున కట్టలు కట్టి లెక్కింపు చేపడతారు. ఈ ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. కొత్త చట్ట సవరణల ప్రకారం మేయర్లు, ఛైర్‌పర్సన్‌లను నేరుగా ఎన్నుకోవడంతో ఈ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మేయర్, ఛైర్‌పర్సన్ పదవులకు 520 మంది, వార్డులు, డివిజన్ స్థానాలకు 10 వేల మందికి పైగా అభ్యర్థులు బరిలో నిలిచారు. కొన్నిచోట్ల ఫిర్యాదుల నేపథ్యంలో రీపోలింగ్ నిర్వహించారు. లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. లెక్కింపు పూర్తయిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఫలితాలను ప్రకటిస్తారు.

సంపాదకీయం

చైనా విజయం మనకు చెబుతున్నదేమిటి?



ఇరవయ్యో శతాబ్ది రెండు మహాయుద్ధాల మధ్యకాలంలో (1919--39) మూడు రకాల ప్రభుత్వ వ్యవస్థలు ప్రపంచ ఆధిపత్యం కోసం పోటీపడ్డాయి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ ఫాసిస్ట్ సమాజాల్ని నిర్మించారు. స్వల్పకాలంలోనే నివ్వెరపరిచే ప్రగతిని సాధించారు. పూర్వ వైభవాన్ని సాధించిన జర్మనీలో ద్రవ్యోల్బణం పూర్తి నియంత్రణలోకి వచ్చింది. మౌలిక వసతులు భారీగా విస్తరించాయి. పనిచేయగల వారందరికీ ఉపాధి అవకాశాలు లభించాయి. సైనిక పాటవం తేరిపార చూడలేని స్థాయికి పెరిగింది. జాతీయతా భావం తిరిగి ప్రజలను ఉద్విగ్న పరచసాగింది. కమ్యూనిజానికి కేంద్రబిందువుగా నిలిచిన సోవియట్ యూనియన్... మౌలిక వసతులను పెద్దఎత్తున నిర్మించటం, సమష్టి సంపద సృష్టి కార్యక్రమాలు, సైనికీకరణ, క్షిపణి, వైజ్ఞానిక సామర్థ్యాలు, విద్య, ప్రజల నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తేవటం వంటి మార్గాల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేసింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఉదార ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక పోటీ, వినియోగదారులకు ఎంపిక స్వేచ్ఛ, మార్కెట్ క్యాపిటలిజం మార్గాన్ని కొనసాగించాయి. ఆ క్షణాన ఫాసిజం అజేయమైన శక్తిగా ప్రపంచానికి కనిపించింది. ఫాసిజం చిత్తుగా ఓడిపోవటంతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. అమెరికా ప్రపంచ ఆర్థిక, సైనిక సూపర్ పవర్‌గా ఆవిర్భవించింది. బ్రిటన్ తన రవి అస్తమించని సామ్రాజ్యాన్ని, ప్రపంచ రాజకీయాల్లో పలుకుబడిని కోల్పోయింది. ఫాసిజంను ఓడించటంలో, నిలువరించటంలో వీరోచిత పోరాటం, అసమాన త్యాగాలు చేసిన దేశంగా సోవియట్ యూనియన్ అమెరికా గుత్తాధిపత్యానికి ఏకైక సవాలుదారుగా నిలిచింది. మరోవంక, తన కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో సోవియట్ యూనియన్ ప్రారంభించిన అంతర్జాతీయ కమ్యూనిజం కార్యక్రమాన్ని నిలువరించే ఏకైక శక్తిగా అమెరికా మోహరించింది. దీంతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. దేశాల మధ్య పోరాటంగా కాకుండా.. మానవ ఆకాంక్షల్ని ఏ రాజకీయ వ్యవస్థ మెరుగ్గా నెరవేర్చగలుగుతుంది? సోవియట్ కమ్యూనిజమా, అమెరికా స్వేచ్ఛా మార్కెట్ క్యాపిటలిజమా? అనే వాదోవవాదాలు వివిధ దేశాలు, రంగాలకు విస్తరించాయి. 1959లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్, అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్‌ల మధ్య జరిగిన సుప్రసిద్ధ వంటింటి సంవాదం (కిచెన్ డిబేట్) అంతా "ఏ వ్యవస్థ వల్ల అభివృద్ధి జరిగింది, ఏది నిలదొక్కుకుంటుంది?' అన్న విషయం చుట్టూ తిరిగింది. చివరికి, రాజుగారి గంగాళంలో పాలు పోసిన తరహాలో గుంపులో గోవిందం పనిసంస్కృతి, రాజ్యవ్యవస్థ గుత్తాధిపత్యం సోవియట్ ప్రజల జీవితాలను ఎలా దుర్భరం చేశాయో ప్రపంచానికి వెల్లడైంది. 1991 పరిణామాలతో పాశ్చాత్య దేశాలు ఈ సైద్ధాంతిక పోరాటంలో విజయం సాధించాయనే అభిప్రాయం ఏర్పడింది. తూర్పు జర్మన్ల పదఘట్టనలే ఓట్లుగా మారి బెర్లిన్ గోడ గత కాలపు చిహ్నంగా మిగిలిపోయింది. గోడకు పేర్చిన ఇటుకలు మ్యూజియం వస్తువులయ్యాయి. దేశం తర్వాత దేశం కమ్యూనిస్టు నియంతృత్వాలపై తిరుగుబాటు చేయటంతో ఇనుప తెర కాస్తా పేకమేడలా కూలిపోయింది. చివరికి, అనూహ్యరీతిలో సోవియట్ యూనియన్ తనను తాను రద్దు చేసుకుంది. ఒక్క తుపాకీ గుండు కూడా పేలకుండా డిసెంబర్ 26, 1991న ఆ చారిత్రక పతనం సంభవించింది. కమ్యూనిజం నామమాత్రమవటంతో పాశ్చాత్య ప్రభుత్వ నమూనా అజేయమన్న అభిప్రాయం కలిగింది. 1945 నుంచి 2010 వరకు చాలా ఏళ్లపాటు ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థ చెట్టాపట్టాలుగా సాగాయి. సంపద సృష్టిలో ఈ సమీకరణ పైచేయి కూడా అనివార్యమన్నట్లు కొనసాగింది. ఆ విశ్వాసాన్నే ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత సుప్రసిద్ధ రాజకీయ ఆర్థికవేత్త ఫ్రాన్సిస్ ఫుకుయామా చాలా నిశ్చితంగా వినిపించారు. అయితే, ఇప్పుడు 21వ శతాబ్దంలో చైనా మరో నమూనాను విజయవంతమైనదిగా నిరూపించింది. భౌతిక ప్రగతి, సాంకేతిక ఆవిష్కరణలు, సైనిక పాటవంలో అమెరికాను సైతం ఆత్మరక్షణలోకి నెట్టింది. మావో నమూనా వైఫల్యం తర్వాత డెంగ్ జియావో పింగ్ 1978లో నాలుగు గొప్ప ఆధునిక, సంస్కరణ ప్రక్రియల్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంతో, చైనా అద్భుత ప్రగతి 2001 నుంచి మొదలైంది. ఆ ఏడాది చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోకి ప్రవేశించటం ఇందుకు దోహదం చేసింది. 2010 నాటికి చైనా ప్రపంచంలోనే వస్తు తయారీ రంగంలో అగ్రస్థానం సాధించింది. ఎగుమతుల్ని ఇబ్బడిముబ్బడిగా చేసింది. ఏ దేశంలో, ఏ విభాగంలో, ఏ మారుమూల ప్రాంతంలో చూసినా చైనా వస్తువులే. 2025 వచ్చేసరికి గణాంకాలు చైనా బలిమిని ఇంకా స్పష్టంగా చాటాయి. ఇప్పుడు ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తుల రంగంలో చైనా వాటా 35 శాతానికి పెరిగింది. తయారీ రంగంలో ఎగుమతులు 20 శాతానికి చేరాయి. మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంలో 13 శాతం చైనీయులదే. ప్రపంచంలోనే అత్యధిక వాణిజ్య మిగులు 1.2 ట్రిలియన్ డాలర్లు సాధించిన దేశం చైనా. ఉక్కు (53 శాతం), లిథియం ఇయాన్ బ్యాటరీలు (75 శాతం), సౌర పలకలు (80 శాతం), యంత్రాలు, పరికరాలు (33 శాతం), విద్యుత్ ఉపకరణాలు (40 శాతం), అరుదైన ఖనిజాల వెలికితీత (రేర్ ఎర్త్ మైనింగ్) (60 శాతం), అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ (91 శాతం), శాశ్వత అయస్కాంతాలు (94 శాతం), విద్యుత్ వాహనాలు (75 శాతం), లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (95 శాతం), బ్యాటరీ సెల్స్ (80 శాతం), సౌర విద్యుత్తు (40 శాతం), థర్మల్ విద్యుత్తు (53 శాతం), బొగ్గు (58 శాతం), సిమెంట్ (53 శాతం)... మొదలైన వాటికి సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచింది. కళ్లు చెదిరే అంకెలివి. ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థను చైనా నమూనా మెరుగుపరిచిందా? అవుననే అభిప్రాయాన్ని ఆ గణాంకాలు ఎవరిలోనైనా స్థిరపరిస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ నేపథ్యంలో, గత ఎనిమిది దశాబ్దాల సంప్రదాయ అభిప్రాయాల్ని పాశ్చాత్య ఉదారవాద దేశాలు పునఃసమీక్షించుకోవాలి. చరిత్ర అంతం కాలేదన్నది నుస్పష్టం! ఈ వాస్తవాల నుంచి రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. చైనా ఈ స్థాయి విజయాన్ని ఎలా సాధించింది? ఉదార ప్రజాస్వామ్యాలు ఆధిపత్యాన్ని ఎలా కోల్పోయాయి? ఈ రెండు ప్రశ్నల్నీ కొంత పరిశీలిద్దాం. మొదటిది, చైనా పెరగటం కంటే ముందు.. ఉదారవాద ప్రజాస్వామ్యాలు మాత్రమే అధిక వృద్ధిని, సాటిలేని ఆవిష్కరణల్ని నమోదు చేశాయన్న వాదన సరికాదు. ఈనాటి ఉదార ప్రజాస్వామిక వ్యవస్థలు, ఆ రకమైన పద్ధతులు లేకుండానే దక్షిణ కొరియా, తైవాన్ గణనీయ ప్రగతిని, ఆవిష్కరణల్ని సాధించాయి. కొంతవరకు, సింగపూర్ ప్రగతిని కూడా ప్రజాస్వామిక నమూనాగా చెప్పలేం. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీ, జపాన్ సాధించిన గొప్ప ప్రగతి సైతం ప్రజాస్వామ్యం ద్వారా వచ్చినది కాదు. కాబట్టి.. ఆవిష్కరణలు, పోటీ, అభివృద్ధికి తగిన విధానాలు, వాతావరణం ఉదార ప్రజాస్వామ్యం లేకున్నా సాధ్యమని హేతుబద్ధంగా భావించవచ్చు. చైనా ప్రగతి ఇదే విషయాన్ని రుజువు చేస్తుంది. చైనా జీవనశైలి బలమైన కుటుంబ వ్యవస్థ గల ఆసియా సాంస్కృతిక విలువలను అనుసరిస్తున్నది. అలాంటి సమాజంలో పిల్లల ప్రతిభా పాటవాలను వికసింపజేయటానికి అత్యధిక ప్రాధాన్యమిస్తారు. ఇందుకోసం మంచి చదువు, నైపుణ్యాలు, వ్యక్తిగత హక్కుల కన్నా ఉమ్మడి హితానికి పెద్దపీట వేశారు. ఆధునిక సాంకేతికతను, మార్కెట్ ఆర్థిక వ్యవస్థను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని అత్యంత సమర్థంగా వినియోగించటం ఈ నమూనాలో భాగం. నాణ్యమైన విద్య, నైపుణ్యాలపై చైనా నిరంతరం దృష్టి కేంద్రీకరించింది. పెద్ద అంశాలు, జాతీయ ప్రాధాన్యం గల విషయాలపై విధాన నిర్ణయాలు పై స్థాయిలో తీసుకున్నా.. వాటి అమలు అత్యధికంగా స్థానిక స్థాయిలోనే జరుగుతుంది. చైనా ప్రభుత్వ వ్యయంలో 54 శాతానికి పైగా స్థానిక ప్రభుత్వాలే నియంత్రిస్తాయి, ఖర్చు చేస్తాయి. ఇది ప్రపంచంలోనే అత్యధిక వాటా! ఒక అర్థవంతమైన విధానంతో, అభివృద్ధి, ఆవిష్కరణలకు దోహదం చేసే పోటీ ఆర్థిక నమూనాకు.. కమ్యూనిస్టు పాలన నుంచి వచ్చే సుస్థిరతను, క్రమశిక్షణను చైనా జోడించింది. తక్షణ రాజకీయ మూల్యం చెల్లించాల్సి ఉంటుందనే భయం లేకుండా దీర్ఘకాల లక్ష్యాలను సాధించే హేతుబద్ధ విధానాలను అనుసరించటానికి చైనా సమాజంపై కమ్యూనిస్టు పార్టీ (సీపీపీ) నియంత్రణ దోహదం చేసిందనటంలో అనుమానం లేదు. న్యాయ... దీర్ఘకాల విధానాన్ని కొనసాగించటం తరచూ ప్రతికూలతగా మారే అవకాశముంది. ప్రజలకు తాత్కాలిక ఉపశమనం, సంతృప్తి కలిగించటం రాజకీయ మనుగడకు కీలకం కావటం ఈ నమూనాలో ప్రస్ఫుటంగా కనిపించే లక్షణం. అది ప్రజాస్వామ్యం తప్పు కాదు. వర్తమాన అవసరాలు, దీర్ఘకాల ప్రయోజనాల మధ్య సమతూకం పాటించే వ్యవస్థీకృత ఏర్పాట్లు చేయకపోవటం మన లోపం. తక్షణ, స్వల్పకాల రాజకీయ మూల్యం సమస్యను ఎదుర్కోవటానికి పటిష్ఠమైన వికేంద్రీకరణే మార్గం. స్థానిక ప్రభుత్వాలు ప్రజలకు, అక్కడుండే వివిధ సమూహాలకు (కమ్యూనిటీలు) దీర్ఘకాల ప్రగతిలో క్రియాశీల పాత్ర, భాగస్వామ్యం కల్పిస్తాయి. అటువంటి హేతుబద్ధ నిర్ణయాల వల్ల తమకు కలిగే పలు రకాల లాభాలను ప్రజలు గ్రహించగలుగుతారు. దురదృష్టవశాత్తూ, భారత్‌లో ప్రభుత్వ వ్యయంలో కేవలం 3 శాతం స్థానిక ప్రభుత్వాల్లో ఖర్చు చేస్తున్నారు. జీ 20 దేశాలన్నిటిలోకీ ఇది అత్యంత తక్కువ! విద్యాప్రమాణాల్లో, చట్టబద్ధపాలనలో మన ఘోర వైఫల్యం ప్రజాస్వామ్యం వల్లా? కాదు. అసమర్థ, ఉదాసీన ప్రభుత్వాల వల్ల. అంటే, మన వైఫల్యాలకు ప్రజాస్వామ్యాన్ని సాకుగా చెప్పి తప్పించుకోవటం సాధ్యం కాదు. పటిష్ఠ ప్రజాస్వామ్యంలో ఈ లొసుగులన్నిటినీ హేతుబద్ధ బహిరంగ చర్చతో అధిగమించగలం. మన ఎన్నికల వ్యవస్థను, రాజకీయ పార్టీలను విద్య, చట్టబద్ధపాలనను సంస్కరించటం ద్వారా మాత్రమే మన సామర్థ్యాన్ని వికసింప చేసుకోగలం.


మైనారిటీవాదం అంటే మతవాదమా?





మైనారిటీ వాదం అంటే మైనారిటీలను వాళ్ల మత విశ్వాసాలతో పాటు దత్తత తీసుకుని చూడాలి అనేది ఒక ఎక్స్‌ట్రీమ్ అయితే, అసలు మైనారిటీల గురించి మాట్లాడడం అంటేనే వాళ్ల మతాలకు మద్దతు పలకడం అన్నది ఇంకో ఎక్స్‌ట్రీమ్. మన దేశంలో (రెలిజియస్) మైనారిటీ అన్న మాట సెకండ్ బిగ్గెస్ట్ మెజారిటీ మతమైన ఇస్లాం నుంచి చిన్న చిన్న మతాలైన జైన్, జొరాష్ట్రియన్ మతాల వరకూ వర్తిస్తుంది.ఈ దేశంలో మైనారిటీ మతాల పట్ల ఉండాల్సిన వైఖరిని నుస్పష్టంగా చూపించిన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్. కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీలోకి అడుగుపెట్టడానికి అంబేద్కర్ 'ఆల్ ఇండియా ముస్లిం లీగ్' సహాయం తీసుకున్నాడు. అంతేకాదు, మహద్ సత్యాగ్రహం సమయంలో జరిగిన దాడుల్లో ఆయన మద్దతుదారులు అప్పట్లో ముస్లింల ఇళ్లల్లో ఆశ్రయం తీసుకున్నారు. కానీ అదే అంబేద్కర్ 'పాకిస్థాన్ అండ్ పార్టిషన్' అనే తన పుస్తకంలో ఇస్లాం గురించి రాయవలసి వచ్చినప్పుడు నిర్వహ్యంగా »»Islam is worldwide regressiveµµ (ఇస్లాం ప్రపంచవ్యాప్తంగా తిరోగామి మతంగానే ఉన్నది) అని రాశాడు. అంతేగాక, హిందూత్వంలో ఉన్న అవలక్షణాలు ఇస్లాంలో కూడా ఉన్నాయనీ, అదనంగా 'హిజాబ్' దురాచారం కూడా ఆ మతంలో ఉన్నదని మహిళా పక్షపాతిగా నిర్మొహమాటంగా వ్యాఖ్యానించాడు. మళ్లీ అదే అంబేద్కర్ 1931 మైనారిటీ ఒప్పందంలో ముస్లింల భద్రత కోసం తగిన రక్షణ ఉండాలని కోరాడు. అంబేద్కర్‌కు ఇస్లాం పొలిటికల్ ఐడియాలజీతో తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ, మైనారిటీ హక్కుల విషయానికొస్తే ఏమాత్రం వెనుకంజ వేయకుండా మద్దతు ఇచ్చాడు. మొన్న సౌదీలో బంగ్లాదేశ్‌కు చెందిన ఒక యువ జంటను అక్రమ సంబంధం ఉన్న జంటగా భావించి చంపేశారు (ఉరి తీశారో, పబ్లిక్‌గా తల నరికి చంపారో-- నిర్ధారించే ఋజువులు దొరకలేదు). మొదట ముద్దు పెట్టుకున్నందుకు చంపేశారని ఇస్లామోఫోబిక్, జియోనిస్ట్ సంస్థలు అబద్ధపు ప్రచారం చేశాయి. కానీ వాళ్లు మక్కాలో ఒక 'ఇండీసెంట్ యాక్ట్' (అశ్లీల చర్య)కు పాల్పడినందువల్ల శిక్షకు గురయ్యారని తేలింది. 'అది ఎంత అశ్లీలం' అన్నదానిపైన ఇస్లాంను ప్రచారం చేసే కొన్ని సోషల్ మీడియా అకౌంట్లు పలు కథనాలు వినిపించాయి. మొత్తం మీద ఆ జంట పవిత్రమైన దైవ సన్నిధిని అపవిత్రం చేసింది అన్నది సారాంశం. వారికి వేసిన శిక్ష ఇస్లామిక్ చట్టం ప్రకారం విధించినది. మనుషులు దేవుడిని అపవిత్రం చేయడం, అందుకని "తక్కువ అపవిత్రమైన" మనుషులెవరో బయల్దేరి వీళ్లను "ఎక్కువ అపవిత్రం"గా నిర్ధారించి చంపడం, తద్వారా దేవుడిని రక్షించడం... ఇదంతా ఏమిటో ఎవరికీ అర్థం కానిది. మొదటగా ఇదొక Disproportionate punishment (తప్పుకు పొసగని శిక్ష). హమాస్ ఇజ్రాయెల్ మీద దాడి చేసి 800 మంది పౌరులను పొట్టనబెట్టుకుంటే, అందులో 40 మంది పిల్లలు, 300 మంది ఆడవాళ్లు కాగా... ఇజ్రాయెల్ ప్రతీకారంగా 70,000 మంది పౌరులను మట్టుబెట్టింది. ఈ డిస్‌ప్రొపోర్షనేట్ కిల్లింగ్‌ను ప్రపంచమంతా జెనోసైడ్ (జాతిపై హత్యాకాండ)గా వర్ణించింది. ఏ పేరుతో పిలిచినా ఇది విచక్షణారహితమైన ప్రతీకార చర్య, అందులో సందేహం లేదు. అయితే ఇక్కడ డిస్‌ప్రొపోర్షనేట్ వనిష్మెంట్ గురించి గగ్గోలు పెట్టే సెక్యులరిస్ట్ లిబరల్స్ నుంచి ఇప్పుడు అమాయకులను 'ఇండీసెంట్ యాక్ట్' పేరుతో తల నరికి/ఉరి తీసి చంపేస్తుంటే కిక్కురుమన్న శబ్దం లేదు. దేవుడి పేరుతో మనిషిని బతికించాల్సిన మతం, చంపడం దాకా వస్తే-- అది మైనారిటీ అయినా, మెజారిటీ అయినా ఆ మత అంధ విశ్వాసాలను కచ్చితంగా వ్యతిరేకించాల్సిందే. అది ఇజ్రాయెల్ అయినా, పాలస్తీనా అయినా, భారత్ అయినా ఏ మినహాయింపు ఉండకూడదు. ఈ సందర్భంలో మన దేశంలో జరగని దానికి మనమెందుకు హైరానా పడాలి అని చాలామంది సెక్యులరిస్ట్ లిబరల్స్ ఒక సాంత్వన వెతుక్కుంటారు. అది కొంతవరకు నిజమే. అయితే, ఇజ్రాయెల్ -- పాలస్తీనా అంశం మీద ఇంచుమించు ప్రతి దేశంలోనూ ఒక రాజకీయ విభజన చోటు చేసుకుంది. ప్రపంచ మానవులుగా నేడు మనం మన దేశ లోటుపాట్లకు అతీతంగా ఏ ప్రాథమిక విలువల కోసం పోరాడుతున్నాం? అన్నది బలంగా చాటాల్సిన సందర్భంలో ఉన్నాం. దానర్థం ఈ దేశం నుంచి వెళ్లిపోయి, ఆ దేశంలో పోరాడాలి అని కాదు. ఒక 'ప్రాపంచిక స్వరం' వినిపించాల్సిన అవసరం ప్రతి బుద్ధిజీవికీ ఉంది. కానీ అఫ్ఘనిస్థాన్‌లో మతం పేరుతో అమ్మాయిలకు చదివే హక్కు లేదని చట్టం చేసినప్పుడు మార్క్సిస్టులు, లిబరల్ ఫెమినిస్టులు కనీస మద్దతుగా ఆ దేశపు మహిళల తరఫున గొంతు విప్పలేదు. అక్కడి దేశ ప్రజలు ఎలాగూ తిరగబడలేరు. తిరగబడాలంటే వారికి బయటి నుంచి సామ్రాజ్యవాద కాంక్షతో వచ్చే మద్దతు తప్ప మరే ఇతర నైతిక మద్దతూ లేదు. ఏ పాలనను ప్రభావితం చేసే స్థాయికి వెళ్తే, అది ఎంత పరిపూర్ణ మతమైనా తిరోగమన సమాజాన్ని సృష్టించడం ఖాయం. అసలు అంత బలవంతుడైన దేవుడికి ప్రభుత్వ ఆలనా పాలనా ఎందుకు అవసరం? ప్రతి మతం వ్యక్తి విశ్వాసం మీదనే నిలబడాలి. ఆ వ్యక్తుల సామూహిక ఆధ్యాత్మిక సరిహద్దును దాటి వెళ్లకూడదు. ఈ బంగ్లాదేశ్ యువ జంట తప్పు చేసిందని ఒకేసారి ప్రాణాలు తీసేయడం, అది కూడా బంగ్లాదేశ్‌కు ఏ మాత్రం చెప్పకుండా చంపడం గర్హనీయమైన విషయం. ఒక ఆటవిక నీతి తరహాలో ఈ మనుషులను చంపారు. ఇందులో దేవుడు ఒక పావు మాత్రమే! ఈ సందర్భంలో అక్కడ ఉన్నది అమెరికా పౌరులు అయి ఉంటే-- అది ముస్లిమ్ అయినా, క్రిస్టియన్ అయినా, హిందువైనా సరే కళ్లకద్దుకుని దౌత్య రాయబారాలు జరిగేవి. చిన్న దేశాలకు అంత దౌత్యబలం ఉండదు. అటువంటి నిరాయుధులను, నిస్సహాయులను దారుణ స్థాయిలో చంపడం కిరాతకం! ఇది మానవ సమాజం మొత్తం తలదించుకోవాల్సిన సంఘటన. దీన్ని ఖండించాల్సిన బాధ్యత మతంతో నిమిత్తం లేకుండా ప్రతి మనిషి పైనా ఉన్నది. అలాగే మతాన్ని రాజ్యాంగం నుంచి, రాజ్యం నుంచి వేరు చేయాల్సిన అవసరాన్ని మరింత స్పష్టంగా మనమంతా గ్రహించాల్సిన సందర్భమిది.

విభజన కాలంలో పృథ్వీరాజ్ నాటకోద్యమం



స్వాతంత్ర్యోద్యమం ఉధృతంగా సాగుతున్న ?1940ల కాలంలో, విభజన పరిస్థితుల మధ్య దేశం అట్టుడుకుతున్న సమయంలో, ఒక నటుడు జాతిని మేల్కొలిపే బాధ్యతను భుజాన వేసుకున్నాడు. బ్రిటిష్ నిషేధాలను బద్దలుకొట్టి నాటకాలను ప్రదర్శించి దేశభక్తిని చాటుకున్నాడు. ఆయనే భారత సినీ, నాటక రంగాలను నాలుగు దశాబ్దాల పాటు ప్రభావితం చేసిన పృథ్వీరాజ్ కపూర్.ఎపృథ్వీరాజ్ కపూర్ 1906 నవంబరు 3న లయల్‌పూర్‌లో (నేటి పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్‌లో) జమీందారీ కుటుంబంలో జన్మించాడు. నటనా రంగంలోకి రావాలన్న ఆకాంక్షతో న్యాయశాస్త్ర అధ్యయనాన్ని మధ్యలోనే ఆపేశాడు. నటన కోసమే 1928లో పెషావర్ నుంచి కలకత్తాలోకి అడుగుపెట్టాడు. అక్కడి 'న్యూ థియేటర్స్'లో పనిచేశాడు. ఆ తరువాత బొంబాయికి మారాడు. 21 ఏళ్ల యువకుడిగా బొంబాయిలో అడుగుపెట్టినప్పటి నుంచి నాటకరంగం పట్ల తనకున్న తపనను మనసులో సజీవంగా దాచుకున్నాడు. ఆయన బలమైన కళాతృష్ణ 'గ్రాంట్ అండర్సన్ థియేటర్'తో తీరింది. ఆంగ్ల నాటకాలు ప్రదర్శించే ఈ కంపెనీలో షేక్‌స్పియర్ నాటకాలు ప్రదర్శించాడు. తర్వాత సినిమాలు తీస్తూ బిజీగా ఉన్నప్పటికీ నాటకాల పట్ల ప్రత్యేక ఆసక్తితో 1944 జనవరి 15న 'పృథ్వీ థియేటర్స్' అనే నాటక సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ తమ నాటకాలను బొంబాయికే పరిమితం చేయకుండా దేశం నలుమూలలా పర్యటించింది. ఆ ప్రదర్శనలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు.లల పాటు నిరంతరం సాగింది. నాటి బ్రిటిష్ ప్రభుత్వం సెన్సార్‌షిప్‌ను ఎదుర్కొని పృథ్వీరాజ్ 1945లో 'దీవార్' నాటకాన్ని ప్రదర్శించాడు. అవిభాజ్య భారతదేశం ఒక సంధి దశలో నిలబడిన చారిత్రక సందర్భంలో... దేశం విభజన జరిగితే కలిగే విషాదాన్ని గురించి హెచ్చరిస్తూ, విభజన పూర్వమే ఈ నాటకాన్ని ప్రదర్శించాడు. తొలుత ఈ నాటకం పట్ల ముస్లిం లీగ్‌కు, ముఖ్యంగా జిన్నాకు అభ్యంతరాలు ఉండడంతో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రదర్శనకు నిరాకరించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం పోరాడి పృథ్వీరాజ్ అనుమతి పొందాడు. నిబ్బరంగా కనిపించే సర్దార్ పటేల్ సైతం ఈ నాటకం చూసి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. ఈ ప్రదర్శన భారతీయ నాటక రంగంలో ఒక చారిత్రక ఘట్టం. స్వాతంత్ర్యం తర్వాత 1948లో 'గద్దార్' నాటక ప్రదర్శనకు పూనుకున్నాడు. దేశంలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా 'గద్దార్' నాటకానికి బొంబాయి సెన్సార్ అనుమతి ఇవ్వడానికి వెనుకాడింది. పృథ్వీరాజ్ నాటి ప్రధాని నెహ్రూను కలిసి ఆయన సూచన మేరకు మౌలానా ఆజాద్ ముందు నాటకాన్ని ప్రదర్శించాడు. నాటక ప్రాధాన్యాన్ని గుర్తించిన ఆజాద్... పృథ్వీ థియేటర్ ప్రదర్శనలన్నింటికీ అనుమతిని ఇప్పించి, బృంద ప్రదర్శనల రైల్వే రాయితీ కల్పించాడు. భారత స్వాతంత్ర్య తొలి వార్షికోత్సవం సందర్భంగా 1948 ఆగస్టు 15న 'గద్దార్' నాటకాన్ని బొంబాయిలో ప్రదర్శించారు. దక్షిణాది పర్యటనలో 1949 జూన్‌లో హైదరాబాద్‌లో ఈ నాటకాన్ని ప్రదర్శించారు. దేశ విభజనకు దారితీసిన పరిస్థితులు, శరణార్థుల ఆక్రందనలు, బిడ్డలను కోల్పోయిన తల్లుల విషాదానికి గద్దార్ నాటకం అద్దం పడుతుంది. పృథ్వీరాజ్ కపూర్ 'ఆహుతి' (1949) నాటకం దేశ విభజన అల్లర్లలో అపహరణకు గురైన మహిళలు ఎదుర్కొన్న అవమానాన్ని ఆవిష్కరించింది. 'పఠాన్' (1947) నాటకంలో సరిహద్దు ప్రాంతంలో హిందూ, ముస్లింల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలను మానవీయ కోణంతో ఆవిష్కరించాడు. సినిమా రంగం దేశ విభజనను ప్రస్తావించడానికి వెనుకాడిన సమయంలో, పృథ్వీరాజ్ నాటకాల రూపంలో ఆ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాడు. అందుకే 1951 నాటికి పృథ్వీరాజ్ కపూర్, ఆయన కుమారుడు రాజ్‌కపూర్ చిత్రాలపై పాకిస్థాన్ ఒక అనధికారిక నిషేధాన్ని అమలు చేసిందని రచయిత సల్మా సిద్ధిఖీ 'ఎవాక్యూయా సినిమా' పుస్తకంలో రాశాడు. 16 సంవత్సరాల (1944--1960) పాటు పృథ్వీరాజ్ తన బృందంతో భారతదేశం అంతటా విస్తృతంగా పర్యటిస్తూ థియేటర్లు, సినిమా హాళ్ల నుంచి పాఠశాలలు, బహిరంగ మైదానాల వరకు వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చాడు. అయితే 'పృథ్వీ థియేటర్స్' ఎన్నడూ నిజమైన ఆర్థిక స్థిరత్వాన్ని సాధించలేదు. పృథ్వీరాజ్ సినీ నటుడిగా సంపాదించిన డబ్బుతో దాని అప్పులను తీర్చవలసి వచ్చేది. అయినా ఆ విధంగానే ఆ సంస్థ దేశ సాంస్కృతిక స్వరూపానికి గణనీయంగా దోహదపడింది. దాని ప్రభావం ఈనాటికీ స్పష్టంగా కనిపిస్తుంది. 'పృథ్వీ థియేటర్స్' ద్వారా చిత్ర పరిశ్రమకు వచ్చిన అసంఖ్యాక నటులు, సంగీతకారులు, స్వరకర్తలు, రచయితలు, సాంకేతిక నిపుణుల ద్వారా కూడా ఈ విజయం ఎంతటిదో మనం అంచనా వేయవచ్చు. ఆ జాబితా గత అరవై ఏళ్ల హిందీ సినిమాలోని ప్రముఖులందరి పేర్ల సమాహారంలా ఉంటుంది. 1960 నాటికి పృథ్వీరాజ్ తన బృందంతో 112 నగరాల్లో 5,982 రోజుల్లో 2,662 ప్రదర్శనలు ఇచ్చాడు. నటుడిగా, నాటక సంస్థ నిర్వాహకుడిగా, పృథ్వీరాజ్ తన నాటక రంగ ప్రస్థానాన్ని 'దేశ సేవలో ఒక కళ'గా మలుచుకున్నాడు. 1972 మే 29న కన్నుమూశాడు. ఆధునిక భారతీయ రంగస్థలం, సినిమా చరిత్రలో పృథ్వీరాజ్ కపూర్ స్థానం చెరిగిపోనిది.

బిజినెస్

లాభాల్లో ఎస్‌బీఐ దూకుడు.. మూడు నెలల్లో రూ.23,038 కోట్లు

క్యూ2లో ఎస్‌బీఐ నికర లాభం రూ.23,038 కోట్లు గత ఏడాదితో పోలిస్తే లాభంలో 14.3 శాతం వృద్ధి నికర వడ్డీ ఆదాయం 15 శాతం పెరిగి రూ.49,143 కోట్లు నిర్వహణ లాభం 1.4 శాతం తగ్గుదల స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.39 శాతానికి తగ్గుదల దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ 2026-27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మంచి ఫలితాలు నమోదు చేసింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 14.3 శాతం పెరిగి రూ.23,038 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.20,160 కోట్ల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయంలో వృద్ధి, రుణ నష్టాల కోసం కేటాయింపులు తగ్గడం లాభం పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 15 శాతం పెరిగి రూ.49,143 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది రూ.42,847 కోట్లుగా ఉంది. రుణాలపై వచ్చిన వడ్డీకి, డిపాజిట్లపై చెల్లించిన వడ్డీకి మధ్య ఉన్న తేడానే నికర వడ్డీ ఆదాయం. మరోవైపు, నిర్వహణ లాభం మాత్రం 1.4 శాతం తగ్గి రూ.26,937 కోట్లకు పరిమితమైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.27,311 కోట్లుగా నమోదైంది. ఈసారి రూ.7,288 కోట్ల మేర ఒకేసారి వచ్చిన ఆదాయం కూడా బ్యాంకు లాభానికి అదనపు ఊతమిచ్చింది. రుణాల నాణ్యతలోనూ ఎస్‌బీఐ మెరుగుదల సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 1.39 శాతానికి తగ్గింది. జూన్ త్రైమాసికంలో ఇది 1.47 శాతంగా ఉంది. నికర నిరర్థక ఆస్తుల (ఎన్ఎన్‌పీఏ) నిష్పత్తి కూడా 0.38 శాతం నుంచి 0.36 శాతానికి దిగివచ్చింది. రుణ నష్టాల కోసం చేసిన కేటాయింపులు గత ఏడాది ఇదే కాలంలోని రూ.5,400 కోట్ల నుంచి రూ.4,217 కోట్లకు తగ్గాయి.



దలాల్ స్ట్రీట్‌లో దూసుకెళ్లిన సూచీలు.. సెన్సెక్స్ 1,225 పాయింట్లు జంప్

-76,917.85 వద్ద ముగిసిన సెన్సెక్స్
-నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85కు చేరిక
-వరుసగా నాలుగో సెషన్‌లోనూ మార్కెట్లకు లాభాలు
-బ్రెంట్ క్రూడ్ ధర తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆశావాదం
-ఎఫ్ఎంసీజీ, రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం, విదేశీ పెట్టుబడులు తిరిగి రావడం, కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లలో ఆశలు పెంచడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,225.07 పాయింట్లు (1.62 శాతం) ఎగబాకి 76,917.85 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 370.05 పాయింట్లు (1.58 శాతం) పెరిగి 23,810.85 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ కీలకమైన 23,800 పాయింట్ల స్థాయిని తిరిగి అధిగమించింది. వరుసగా నాలుగో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాలు నమోదు చేశాయి. ఈ నాలుగు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు 5 శాతం మేర పెరిగాయి. మార్కెట్ ర్యాలీకి ప్రధానంగా ముడిచమురు ధరల తగ్గుదల తోడైంది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర గత సెషన్‌లో సుమారు 7 శాతం పడిపోయి బ్యారెల్‌కు 105 డాలర్ల స్థాయికి చేరింది. అమెరికా-ఇరాన్ మధ్య దౌత్య చర్చల్లో పురోగతి ఉండొచ్చన్న సంకేతాలతో సరఫరాకు ఆటంకాలు తగ్గుతాయనే అంచనాలు ఏర్పడ్డాయి. భారత్ తన చమురు అవసరాల్లో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. అందువల్ల ముడిచమురు ధరలు తగ్గితే దేశ దిగుమతి బిల్లు, ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. కంపెనీలకు ముడిసరుకు, ఇంధన వ్యయాలు తగ్గుతాయన్న ఆశలతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. మరోవైపు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీ మార్కెట్లలో మళ్లీ కొనుగోళ్లు చేపట్టడం కూడా సూచీలకు బలాన్నిచ్చింది. రంగాలవారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ 2.5 శాతం పెరిగింది. రియల్టీ సూచీ 2.2 శాతం, ప్రైవేట్ బ్యాంకుల సూచీ 1.78 శాతం లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఆటో, మీడియా రంగాల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. నిఫ్టీ 50లో బీఎస్ఈ లిమిటెడ్, టాటా కన్స్యూమర్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభపడిన వాటిలో ముందున్నాయి. మరోవైపు ఇన్ఫోసిస్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. మొత్తం 16 ప్రధాన రంగాల సూచీల్లో 13 లాభాలతో ముగిశాయి. హెచ్‌యూఎల్ షేరు దాదాపు 4 శాతం పెరిగింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కొనుగోళ్లు జరిగాయి. ఈ పరిణామం మార్కెట్ లాభాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదని సూచించింది. అయితే అంతర్జాతీయ పరిణామాలు, ముడిచమురు ధరల్లో మార్పులు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, కంపెనీల క్యూ2 ఫలితాలు తదుపరి సెషన్లలోనూ మార్కెట్ దిశను ప్రభావితం చేయనున్నాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలపైనా ఇన్వెస్టర్లు దృష్టి సారించనున్నారు.

భారత్‌తో కయ్యాలు.. పాకిస్థాన్‌కు రూ.3.5 లక్షల కోట్ల నష్టం!

-2019 నుంచి భారత్‌తో వాణిజ్యం నిలిపివేత వల్ల పాక్‌కు 40 బిలియన్ డాలర్ల నష్టం
-భారత్ నుంచి దిగుమతులు ఆగడంతో రవాణా ఖర్చులు పెరుగుదల
-ఔషధ రంగానికి ఏటా 2-3 బిలియన్ డాలర్ల ఆదా అవకాశం
-పత్తి కొరతతో వస్త్ర పరిశ్రమపై 5 బిలియన్ డాలర్ల అదనపు భారం
-భారత్‌తో వాణిజ్యం పునరుద్ధరిస్తే సరఫరా ఖర్చులు తగ్గుతాయని అంచనా



భారత్‌తో వాణిజ్య సంబంధాలు నిలిచిపోవడంతో 2019 నుంచి ఇప్పటివరకు పాకిస్థాన్‌కు సుమారు 40 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3.5 లక్షల కోట్ల) ఆర్థిక నష్టం వాటిల్లిందని పాక్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ చైర్మన్ నూర్ మహమ్మద్ ఖనూరి వెల్లడించారు. పుల్వామా ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వాణిజ్య బంధాలు దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల కోసం ఇప్పుడు పాక్ దూర ప్రాంతాల్లోని దేశాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దీంతో సరుకు రవాణా ఛార్జీలు పెరగడంతో పాటు వస్తువులు చేరేందుకు ఎక్కువ సమయం పడుతోందని వివరించారు. భారత్ నుంచి ముడిసరుకులు దిగుమతి చేసుకునే పాకిస్థాన్ ఔషధ రంగంపై ఈ పరిణామం ప్రభావం చూపిందని ఖనూరి పేర్కొన్నారు. భారత్‌తో తిరిగి వాణిజ్యం ప్రారంభిస్తే ఏటా 2 నుంచి 3 బిలియన్ డాలర్లు ఆదా చేయవచ్చని అంచనా వేశారు. దేశీయంగా పత్తి ఉత్పత్తి తగ్గడంతో వస్త్ర పరిశ్రమకు అదనంగా 5 బిలియన్ డాలర్ల భారం పడిందన్నారు. దీంతో బ్రెజిల్, ఈజిప్ట్, చైనా, అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. పత్తి పండించే ప్రాంతాల్లో రైతులు చెరకు సాగు వైపు మళ్లుతుండటంతో భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చక్కెర, ఎరువులు, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు, ఇనుము, ఉక్కు, కూరగాయలు, భారీ యంత్రాల కోసం కూడా పాకిస్థాన్ దూర దేశాలపై ఆధారపడుతోందని ఖనూరి చెప్పారు. భారత్‌తో వాణిజ్యం పునరుద్ధరిస్తే రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుందని, పెట్రోలియం దిగుమతుల భారం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో భారత పర్యాటకులు పాకిస్థాన్‌లోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలతో పాటు వారి పూర్వీకుల గ్రామాలను సందర్శించేవారని, వాణిజ్య సంబంధాలు తెగిపోవడంతో ఆ పర్యాటక ఆదాయాన్నీ కోల్పోయామని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, కుటుంబ సంబంధాలు మెరుగైన ప్రాంతీయ సహకారానికి పునాదిగా నిలవగలవని పేర్కొన్నారు.

సొంత ఖర్చుతోనే సింధు, లక్ష్యసేన్ విజయాలు.. భారత షట్లర్లకు నిధుల కష్టాలు!

-యూరప్ పర్యటనకు నిధులు విడుదల చేయని సాయ్
-ఆటగాళ్లే ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులు భరించిన వైనం
-కొందరు ఆటగాళ్లు కోచ్‌లు లేకుండానే పోటీల్లో పాల్గొన్న దుస్థితి
-గదువులోగా ప్రతిపాదన ఇవ్వలేదని సాయ్ వివరణ

ఆసియా క్రీడల ఫలితాల వల్లే నిధులు ఆగాయన్న వాదనను ఖండించిన సాయ్ భారత బ్యాడ్మింటన్ స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ యూరప్ పర్యటనలో టైటిళ్లు గెలిచి సత్తా చాటారు. అయితే ఆ టోర్నీలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చుల విషయంలో వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) నిధులు విడుదల చేయలేదని సమాచారం. 'ఇండియన్ ఎక్స్ ప్రెస్'ను ఉటంకిస్తూ 'ఇండియా టుడే' కథనం ప్రకారం.. ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులను ఆటగాళ్లే భరించాల్సి వచ్చింది. నిధులు అందకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన సింధు.. కొంత ఖర్చును తానే భరించానని, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సంస్థ కూడా సాయం చేసిందని తెలిపింది. నిధుల కొరత ప్రభావం ఆటగాళ్ల సహాయక సిబ్బందిపైనా పడింది. కోచ్‌ల ఖర్చులు భరించలేక కొందరు వారిని వెంట తీసుకెళ్లలేకపోయారు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అష్మితా చాలిహా, డెన్మార్క్ ఓపెన్‌లో తస్వీ శర్మ కోచ్ సహాయం లేకుండానే పోటీపడ్డారు. నిధులు నిలిచిపోవడానికి కారణంపై భిన్న కథనాలు వెలువడ్డాయి. ఆసియా క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రదర్శన దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అనుమానించినా.. ఆ వాదనను సాయ్ అధికారి ఖండించారు. టోర్నీలకు 30 రోజుల ముందుగా సమర్పించాల్సిన ప్రతిపాదనను బ్యాడ్మింటన్ సంఘం (బీఏఐ) గదువులోగా ఇవ్వకపోవడంతో నిధులు విడుదల కాలేదని వివరించారు. నిధుల ఇబ్బందుల నేపథ్యంలోనూ భారత ఆటగాళ్లు మంచి ఫలితాలు సాధించారు. జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలవగా, సింధు మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో టైటిల్. మరోవైపు, రాబోయే టోర్నీలకు నిధుల సాయం పునరుద్ధరిస్తామని సాయ్ తెలిపినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పేర్కొంది. అయితే యూరప్ పర్యటనలో



ఆటగాళ్లు స్వయంగా పెట్టుకున్న ఖర్చులను తిరిగి చెల్లించబోమని స్పష్టం చేసినట్లు తెలిపింది.

స్పోర్ట్స్

కివీస్ గడ్డపై సచిన్ రికార్డుపై కన్నేసిన కోహ్లీ.. కావాల్సింది 139 పరుగులే!

-కివీస్‌లో అత్యధిక వన్డే పరుగులు చేసిన భారతీయుడిగా నిలిచేందుకు 139 రన్స్ అవసరం
-ప్రస్తుతం ఈ జాబితాలో 652 పరుగులతో అగ్రస్థానంలో సచిన్
-ఇప్పటివరకు న్యూజిలాండ్‌లో 11 వన్డేల్లో 514 పరుగులు చేసిన కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఒక రికార్డును అధిగమించేందుకు సిద్ధమవుతున్నాడు. న్యూజిలాండ్ గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచేందుకు కోహ్లీకి కేవలం 139 పరుగులు మాత్రమే అవసరం. కివీస్‌తో జరగబోయే ఐదు వన్డేల సిరీస్‌లో కోహ్లీ ఈ మైలురాయిని అందుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ న్యూజిలాండ్‌లో 18 వన్డేలు ఆడి 652 పరుగులు చేశారు. మరోవైపు విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 11 మ్యాచుల్లో 514 పరుగులు సాధించాడు. ఈ సిరీస్‌లో మరో 139 పరుగులు చేస్తే సచిన్‌ను అధిగమించి కివీస్ గడ్డపై అత్యధిక వన్డే పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. ఈ జాబితాలో సచిన్ తర్వాత 598 పరుగులతో వీరేంద్ర సెహ్వాగ్ రెండో స్థానంలో ఉండగా.. కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. వారి తర్వాత ఎంఎస్ ధోని, రాహుల్ ద్రవిడ్ ఉన్నారు. న్యూజిలాండ్‌లో కోహ్లీకి మంచి రికార్డు ఉంది. అక్కడ ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. కివీస్‌పై కోహ్లీ అత్యధిక స్కోరు 123 పరుగులు. సిరీస్‌లో భాగంగా తొలి వన్డే రేపు ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరగనుంది.

ఐపీఎల్‌లో భారీ ట్రేడ్: పంజాబ్‌కు హార్దిక్.. ముంబైకి అర్ష్‌దీప్!

-హార్దిక్ పాండ్యాను పంజాబ్‌కు బదిలీ చేయనున్న ముంబై ఇండియన్స్
-బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, విష్ణు వినోద్‌లను తీసుకోనున్న ముంబై
-ఇరు ఫ్రాంచైజీల మధ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లు కథనాల వెల్లడి
-గతంలో కేకేఆర్, రాజస్థాన్, చెన్నైలతో ట్రేడింగ్ చర్చలు విఫలం
-ఈ డీల్‌తో ఐపీఎల్ ట్రేడ్ మార్కెట్‌లో మరిన్ని మార్పులకు అవకాశం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ, క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టించే పరిణామం ఒకటి చోటుచేసుకుంది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్‌కు బదిలీ చేసేందుకు ముంబై ఇండియన్స్ (ఎంఐ) అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా పంజాబ్ నుంచి యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ ముంబై ఇండియన్స్ జట్టులోకి రానున్నారు. ప్రముఖ క్రీడా మ్యాగజైన్ 'స్పోర్ట్స్‌స్టార్' తన కథనంలో ఈ విషయాన్ని వెల్లడించింది. ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) ఉన్నత యాజమాన్యాల మధ్య చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లు పేర్కొంది. అయితే, ఈ భారీ డీల్‌పై ఇరు ఫ్రాంచైజీలు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. "రికీ పాంటింగ్ కోచ్‌గా ఉన్న ఫ్రాంచైజీ (పంజాబ్) ముంబై ఇండియన్స్‌తో చర్చలలో పురోగతి సాధించింది. హార్దిక్ పాండ్యాకు బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ విష్ణు వినోద్‌లను పంపే అవకాశం ఉంది" అని ఆ కథనం పేర్కొంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసినప్పటి నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై యాజమాన్యం వదులుకోవాలని చూస్తున్నట్లు వార్తలు





వస్తున్నాయి. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) వంటి జట్లతో ముంబై చర్చలు జరిపింది. హార్దిక్‌కు బదులుగా హర్షిత్ రాణా, అంగ్‌క్రిష్ రఘువంశీలను కేకేఆర్ నుంచి ముంబై కోరగా, అందుకు ఆ జట్టు నిరాకరించింది. అలాగే, యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్‌ల కోసం రాజస్థాన్‌తో, ఆయుష్ మాత్రే కోసం చెన్నైతో జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి. అయితే, ఎవరూ ఊహించని విధంగా పంజాబ్‌తో డీల్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత గాయంతో మైదానానికి దూరంగా ఉన్న హార్దిక్, నేరుగా ఐపీఎల్ 2027 సీజన్‌లోనే ఆడతాడని అంచనా. ఈ అనూహ్య ట్రేడ్ కారణంగా ఐపీఎల్ మార్కెట్‌లో మరిన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ డీల్ తర్వాత పంజాబ్ జట్టు, మార్కస్ స్టోయినిస్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసి, వారి నుంచి ఎడమచేతి వాటం పేసర్ మొహ్సిన్ ఖాన్‌ను తీసుకునేందుకు ప్రయత్నించవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కుట్రపాకంలో పసుపు ప్రభంజనం.. పూల వర్షం, బాణసంచా హోరులో తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రచారం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 03 నవంబర్

తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం గ్రామంలో ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. ఎకూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని తొండూరు పీరమ్మ గారు, జడ్పీటీసీ అభ్యర్థిని ముచ్చేలి ధనలక్ష్మి గార్ల గెలుపును కాంక్షిస్తూ తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజానీకం నీరాజనాలు పలికారు. డా. డాలర్స్ దివాకర్ రెడ్డి కుట్రపాకం గ్రామంలో అడుగుపెట్టగానే యువత, కార్యకర్తలు,అభిమానుల కేరింతలతో గ్రామం మారుమోగింది. భారీగా బాణసంచా కాల్చి, గజమాలలతో, దారిపొడవునా పూల వర్షం కురిపిస్తూ తమ అభిమాన నేతకు, కూటమి అభ్యర్థులకు





గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్లిన దివాకర్ రెడ్డి , ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాగూరు కాలనీలో ఎన్నికల పండుగ: డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన జనం







-డాలర్స్ దివాకర్ రెడ్డి గారి రాకతో నాగూరు కాలనీలో సందడ
-- భుజాలపై ఊరేగించిన యువత
-బాణాసంచా, పూల వర్షంతో దద్దరిల్లిన ఎంపీటీసీ అభ్యర్థి తొండూరు పీరమ్మ గారి స్వగ్రామం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 03 నవంబర్

చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం పంచాయితీలోని నాగూరు కాలనీలో ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది. ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి తొండూరు పీరమ్మ గారి సొంత గడ్డపై జరిగిన ప్రచారంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.

-డాలర్స్ దివాకర్ రెడ్డి కాలనీలో అడుగుపెట్టగానే పండుగ వాతావరణం నెలకొంది.

అభిమానులు, యువత ఉత్సాహంతో ఉరకలెత్తుతూ బాణాసంచా పేల్చి, అడుగడుగునా పూల వర్షం కురిపించారు. తమ అభిమాన నేతపై ఉన్న ప్రేమను చాటుకుంటూ, ఆయనను భుజాలపై ఎత్తుకుని ఊరంతా ఊరేగిస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. అనంతరం జడ్పీటీసీ అభ్యర్థి ముచ్చేలి ధనలక్ష్మి ఎంపీటీసీ అభ్యర్థి తొండూరు పీరమ్మ గారితో కలిసి డాలర్స్ దివాకర్ రెడ్డి కాలనీలోని ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. తమ సొంత ఊరి అడపదుచు పీరమ్మ గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, డాలర్స్ దివాకర్ రెడ్డి గారి వెంటే తామంతా నడుస్తామని నాగూరు కాలనీ వాసులు ఏకగ్రీవంగా తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో పాటు తనపల్లి కుంట్రపాకం పంచాయతీ కూటమి ముఖ్య నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో ఆర్‌కే వ్యాలీ విద్యార్థుల ప్రతిభ

-రాష్ట్రస్థాయి పోటీల్లో 22 పతకాలు.. జూనియర్ బాలికల విభాగంలో జట్టు ఛాంపియన్‌షిప్

వేంపల్లె నవంబర్ 3 (కదిలించే వార్త):

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఇడుపులపాయ ఆర్‌జీయూకేటీ ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎన్‌టీఆర్ జిల్లా తిరువూరులో అక్టోబరు 3, 4 తేదీల్లో నిర్వహించిన 13వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి క్లాసిక్, ఎక్విప్డ్ బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 22 పతకాలు సాధించారు. వీటిలో 13 స్వర్ణాలు, నాలుగు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి.జూనియర్ బాలికల విభాగంలో జట్టు ఛాంపియన్‌షిప్ సాధించగా, సబ్ జూనియర్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఎం. రాఘవేంద్ర జూనియర్ స్ట్రాంగ్‌మన్ విభాగంలో రెండో స్థానం సాధించాడు.సువర్ణ బెంగళూరు క్లాసిక్ బెంచ్‌ప్రెస్‌లో రజతం, ఎక్విప్డ్ విభాగంలో స్వర్ణం సాధించింది. జి.వి.ఎల్. సుప్రజ ఎక్విప్డ్ విభాగంలో రజతం, సంధ్య పంచేటి రెండు విభాగాల్లో స్వర్ణాలు సాధించారు. పి. వైష్ణవి రెండు విభాగాల్లో రజతాలు కైవసం చేసుకుంది. వై. జశ్వంత్ ఎక్విప్డ్



విభాగంలో కాంస్యం, సన్నీ మెడబాల, వెన్నెల రెండు విభాగాల్లో కాంస్య పతకాలు సాధించారు. గర్వితా తివారీ, మేఘన క్లాసిక్, ఎక్విప్డ్ విభాగాల్లో స్వర్ణాలు గెలుచుకున్నారు.విద్యార్థుల విజయంపై క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు కోచ్ బాల గోవింద్ తివారీ శిక్షణ, మార్గదర్శకత్వం అందించారు. విజేతలను, కోచ్‌ను, సహకరించిన సిబ్బందిని విశ్వవిద్యాలయ యాజమాన్యం అభినందించింది.

ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి

-రేపటి నుంచి జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకూ పకడ్బందీ ఏర్పాట్లు
-జిల్లా కలెక్టర్ డా. ఎన్. వెంకటేశ్వర్
-పటిష్ట పోలీసు బందోబస్తు, అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహణ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు

తిరుపతి రూరల్ కదిలించే వార్త నవంబర్ 3

తిరుపతి జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తయిందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం రాత్రి ఎన్ వి ఆర్ట్స్ కాలేజ్ నందు ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల అధికారులు మరియు పోలీసు సిబ్బంది మధ్య సమన్వయంతో కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు. ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా కౌంటింగ్ పూర్తి కావడం సంతోషకరమన్నారు. వెంకటగిరి, పుత్తూరు, నూళ్లూరుపేట పురపాలక సంఘాల్లో మధ్యాహ్నానికే ఓట్ల లెక్కింపు పూర్తయిందని, ఆయా పురపాలక సంఘాల చైర్‌పర్సన్, వార్డు సభ్యుల విజేతలను ప్రకటించడం జరిగిందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మేయర్, అన్ని డివిజన్లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కూడా పూర్తయిందని, ఫలితాల ప్రకటన ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నాయుడుపేట పురపాలక సంఘంలోనూ మరో గంటలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన తరహాలోనే రేపటి నుంచి జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 4న ఎన్నికల సామగ్రి పంపిణీ, నవంబర్ 5న పోలింగ్ నిర్వహణకు అవసరమైన



ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. రేపటి నుంచి జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విడతలో, తిరుపతి జిల్లాలోని 35 మండలాల్లో నిర్వహించనున్న నేపథ్యంలో తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల తరహాలోనే రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను అందుబాటులో ఉంచడంతో పాటు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన చోట పోలీసు ఉన్నతాధికారులను కూడా విధుల్లో నియమించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్లందరూ సంయమనం పాటిస్తూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనవసర ప్రకటనలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని కోరారు. ఓటరు కాని వ్యక్తులు సంబంధిత ప్రాంతాల్లోకి వచ్చి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు, మీడియా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసు యంత్రాంగానికి సహకరించి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా తోడ్పడాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

లోవకుమారికి మద్దతుగా పి. నాయకంపల్లిలో ఇంటింటా ప్రచారం


గండేపల్లి నవంబర్ 3 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం పి. నాయకంపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి ఎలుబండి లోవకుమారికి మద్దతుగా మల్లిరెడ్డి పాపారావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ప్రజలతో చర్చిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, గ్రామస్థాయి నాయకులు, ముఖ్య నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రేపు జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలును కోరారు.



పులివెందుల 12వ వార్డులో టిడిపి మహ్మద్ అక్రమ్ గెలుపు

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 03:-



పులివెందుల మున్సిపల్ 12వ వార్డును టీడీపీ కైవసం చేసుకుంది. టీడీపీ అభ్యర్థి మహ్మద్ అక్రమ్ 645 ఓట్లు సాధించి, వైసీపీ అభ్యర్థి షేక్ హఫీజుల్లా (214 ఓట్లు) పై 431 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నోటాకు 2 ఓట్లు పోలవగా, 15 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. ఈ వార్డులో మొత్తం 876 ఓట్లు పోలయ్యాయి.

పులివెందుల 11వ వార్డు టీడీపీ అభ్యర్థి షేక్ ఫయాజ్ కైవసం

పులివెందుల కదిలించే వార్త, నవంబర్ 03:-



పులివెందుల మున్సిపల్ 11వ వార్డును టీడీపీ కైవసం చేసుకుంది. టీడీపీ అభ్యర్థి షేక్ ఫయాజ్ 586 ఓట్లు సాధించి, వైసీపీ అభ్యర్థి మహ్మద్ బాషా (196 ఓట్లు)పై 390 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి షేక్ నాయాజ్‌కు 3 ఓట్లు రాగా, 34 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. మొత్తం 819 ఓట్లు పోలయ్యాయి.

పులివెందుల 9వ వార్డులో జనసేన కూటమి అభ్యర్థి ఘన విజయం

-877 ఓట్ల భారీ మెజార్టీతో ఆలూరు ముని సుభాషిణి గెలుపు.. ప్రజలకు కృతజ్ఞతలు
-తెలిపిన జనసేన సమన్వయకర్త దాసరి రవిశంకర్

వేంపల్లె నవంబర్ 3 (కదిలించే వార్త):



పులివెందుల మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 9వ వార్డు నుంచి ఎన్డీఏ కూటమి తరఫున జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆలూరు ముని సుభాషిణి ఘన విజయం సాధించడం హర్షణీయమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త దాసరి రవిశంకర్ అన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నీరజమ్మపై 877 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడం వట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుభాషిణికి ఓటు వేసి ఆదరించిన 9వ వార్డు ప్రజలకు, విజయానికి కృషి చేసిన ఎన్డీఏ కూటమి నాయకులకు, జనసేన పార్టీ కార్యకర్తలకు దాసరి రవిశంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో వేంపల్లె మండల జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దాసరి రవిశంకర్ విజ్ఞప్తి చేశారు.

వల్లెపు వరప్రసాద్ కుహృదయపూర్వక అభినందనలు

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 3



పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వల్లెపు వరప్రసాద్ 357 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని

-రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు

గంగల వీరాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి నాంది కావాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలను కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు, ఆ దేవదేవుని ఆశీస్సులు వల్లెపు వరప్రసాద్ కి, వారి కుటుంబ సభ్యులకు మరియు పులివెందుల ప్రజలకు కలకాలం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని గంగల వీరాంజనేయులు తెలియజేస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన తిరుపతి కార్పొరేషన్ మేయర్ కౌంటింగ్..





తిరుపతి: కదిలించే వార్త నవంబర్ 3

తిరుపతి మేయర్ గా టిడిపి అభ్యర్థి జేబీ శ్రీనివాస్ 61712 ఓట్ల భారీ ఆధిక్యతతో గెలుపు



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710